AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 174 | ఆదివారం 18, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# ప్రాజెక్టులపై జగడం

సాగునీటి రంగంపై తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో శనివారం నాడు శ్వేతపత్రం విడుదల చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి వాటాలు, ప్రాజెక్టుల అప్పగింతల్లో చేసిన తప్పిదాలపై ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేశారు. సాగునీటి రంగంపై ప్రతిపక్షాల అభిప్రా యాలను విన్నమని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం గోదావరి ప్రాజెక్టులపై విశ్రాంత ఇంజనీర్లతో కమిటీ వేసిందని తెలిపారు. ఆ కమిటీ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టామని చెప్పారు.

- సాగునీటి రంగంపై శ్వేతపత్రం విడుదల
- గత ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- ఇప్పటికైనా బిఆర్ఎస్ చేసిన తప్పులు ఒప్పుకోవాలి
- కెసిఆర్ విధానాల వల్ల తీవ్ర అన్యాయం
- సీఎం రేవంత్
- మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్

2లో





# ఇరిగేషన్‌పై శ్వేత పత్రం సత్యదూరం ...హరీశ్‌రావు

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

అసెంబ్లీలో ఇరిగేషన్ మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై స్వల్పకాలిక చర్చ జరుగుతోంది. ఈ చర్చలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన శ్వేత పత్రం సత్యదూరంగా ఉందని విమర్శించారు. సభలో ఇచ్చిన పుస్తకం తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. ఆ మేరకు ఆయన ఒక్కో అబద్ధాన్ని విడమర్చి చెప్పారు.



## ఆత్మసాక్షి ఉంటే హరీశ్‌రావు రాజీనామా చేయాలి

వార్త 2లో



# కులగణనకు చట్టబద్ధత కల్పించాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

కులగణనకు చట్టబద్ధత కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. తక్షణమే అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించాలన్నారు. బీసీ సబ్ ప్లాన్‌కు కూడా చట్టబద్ధత కల్పించాలన్నారు. కులగణన తీర్మానం కంటితుడుపు చర్య అని పేర్కొన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదన్నారు. కుల గణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఎలా చేస్తారో ప్రభుత్వం చెప్పలేదన్నారు. స్పష్టత లేని కులగణన తీర్మానం బీసీలను మభ్యపెట్టే చర్య అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. తలాతోకని తీర్మానాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. బీసీలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. బిహార్, కర్నాటకలో కులగణన చేపట్టే ముందు చట్టం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీది బీసీ వ్యతిరేక చరిత్ర అని ఎమ్మె ల్సీ కవిత పేర్కొన్నారు. మండల్ కమిషన్ సమయంలో పార్లమె ంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడారన్నారు. 2011లో యూపీఏ హయాంలో చేసిన కులగణన నివేదికను ఎం దుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. బీసీలు ఇప్పుడే గుర్తుకొచ్చారా అన్నది రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ బాధ్యతలేని మాటలు మానుకోవాలని కవిత పేర్కొన్నారు.



వార్త 2లో

# అసెంబ్లీ వేదికగా కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్



## పైసా లేకుండా దర్శనం చేసుకునే ఏకైక జాతర మేడారం..

పైసా లేకుండా దర్శనం చేసుకునే ఏకైక జాతర మేడారం అని మంత్రి సీతక్క అన్నారు. శనివారం మేడారంలో ఆర్టీసీ తాత్కాలిక బస్టాండ్‌ను ప్రారంభించిన మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.

వార్త 2లో

## కాళేశ్వరంపై బీజేపీ సీబీఐ విచారణ అడగడం పెద్ద జోక్



న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ సీబీఐ విచారణ అడగడం ఒక పెద్ద జోక్ అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ ఒకటే వ్యవ హార శైలిలో నడుస్తున్నాయని ప్రజలకు తెలుసన్నారు. బీఆర్ఎస్, బీజేపీకి మధ్య సయోధ్య ఉందని.. అందుకే ఎమ్మెల్సీ కవిత బయట ఉందన్నారు. కవి తను రెండేళ్ల నుంచి ఎందుకు అరెస్ట్ చేయలే కపోయారని ప్రశ్నించారు. కేసీఆర్ పదే ళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు కాళేశ్వరంపై ఎం దుకు సీబీఐ దర్యాప్తు వేయలేకపోయారని ప్రశ్నిం చారు. కేసీఆర్ అవినీతిని సీబీఐకి అప్పగిస్తే కేసీఆర్ సేఫ్ అవుతారన్నారు. కుట్రపూరి తంగా కేసీఆర్‌ను కాపాడటానికి బీజేపీ కాళేశ్వ రంపై సీబీఐ దర్యాప్తు కోరుతోందని విమర్శించారు. కాళేశ్వ రం కేసు సీబీఐకి అప్పగిస్తే కేసీఆర్ సేఫ్‌గా ఉంటారని బీజేపీ నేతలు ఆలోచన చేస్తున్నారన్నారు. కేసీఆర్ జుట్టును వారి చేతిలో పెట్టుకోవాలని బీజేపీ చూస్తోందన్నారు. కేసీఆర్‌ను కాపాడే కుటిల బుద్ధి బీజేపీ నేతల్లో కనిపిస్తోందని నారాయణ వ్యాఖ్య లు చేశారు.



ఢిల్లీలో బీజేపీ పార్టీకి చెందిన ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఆ మీటింగ్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం ఎలా ప్రచారం చేయా లన్న అంశాలను ఆయన తమ పార్టీ వర్గీయులకు దిశానిర్దేశం చేశారు. పేద ప్రజల కోసం తమ ప్రభుత్వం ఎలా పనిచేసింది, దేశ అభివృద్ధి, ప్రపంచ వ్యాప్తంగా భారత ర్యాంకింగ్ ఎలా పెరిగిందన్న అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 370 సీట్లు గెలవడం తమ పార్టీ సిద్ధాంతకర్త శ్యామ ప్రసాద్ ముఖర్జీకి నిజమైన నివాళి అవుతు ందన్నారు.

# 370 సీట్లు గెలవడమంటే ముఖర్జీకి నివాళి ఇవ్వడమే.. ప్రధాని మోదీ



వార్త 2లో

# ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతం..

అభినందనలు ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతం..

అభినందనలు తెలిపిన చైర్మన్

# ప్రాజెక్టులపై జగడం

### సాగునీటి రంగంపై శ్వేతపత్రం విడుదల
### గత ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలి
### ఇప్పటికైనా బిఆర్ఎస్ చేసిన తప్పులు ఒప్పుకోవాలి
### కెసిఆర్ విధానాల వల్ల తీవ్ర అన్యాయం
### సీఎం రేవంత్



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సాగునీటి రంగంపై తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో శనివారం నాడు శ్వేతపత్రం విడుదల చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి వాటాలు, ప్రాజెక్టుల అప్పగింతల్లో చేసిన తప్పిదాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటి రంగంపై ప్రతిపక్షాల అభిప్రాయాలను విన్నమని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం గోదావరి ప్రాజెక్టులపై విశ్రాంత ఇంజనీర్లతో కమిటీ వేసిందని తెలిపారు. ఆ కమిటీ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మరో స్థలంలో ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు ఇక్కడే అడుగు పడిందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులపై ప్రజలకు క్షమాపణ చెప్పకుండా ప్రభుత్వాన్ని దబాయిస్తున్నారని అన్నారు. వారు చేసిన తప్పులను అంగీకరించినట్లయితే తెలంగాణ సమాజంలో వారు చులకన కాకుండా ఉండేవారని అన్నారు. గులాబీ నేతలు తప్పులను అంగీకరించకుండా అసెంబ్లీలో ఎందుకు ఎదురుదాడి చేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తే తప్పుల తడక అంటున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు చేసిన తప్పులను ఒప్పుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా కోసం గత కేసీఆర్ ప్రభుత్వం పట్టుపట్టలేదని.. అందువల్లే ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఓంపీలు వచ్చాయని మండిపడ్డారు. కేసీఆర్ విధానాల వల్లే హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆత్మసాక్షి ఉంటే హరీశ్‌రావు రాజీనామా చేయాలి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సాగునీటి రంగంపై తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం నాడు శ్వేతపత్రం విడుదల చేసింది. నీటి వాటాలు, ప్రాజెక్టుల అప్పగింతలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడా అవినీతి జరగలేదని చెప్పారని.. అవినీతి జరిగిందో లేదో మాజీమంత్రి హరీశ్ రావు ఆత్మసాక్షిగా చెప్పాలని ప్రశ్నించారు. నీటిపారుదల రంగంలో రూ. 1.8 లక్షల కోట్లతో టెండర్లు చేపట్టారని చెప్పారు. ఈ విషయ ంలో లోగుట్టు మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు. అవినీతి జరగలేదని రుజువు చేయాలని.. ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పకుండా ఎలా తప్పించుకుంటారని నిలదీశారు. రాజీనామా చేస్తానని గట్టిగా చెప్పినంత మాత్రాన తప్పు ఒప్పు కాదుగా? అని ప్రశ్నించారు. ఆత్మసాక్షి ఉంటే హరీశ్‌రావు రాజీనామా చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు.

## పైసా లేకుండా దర్శనం చేసుకునే ఏకైక జాతర మేడారం..

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

పైసా లేకుండా దర్శనం చేసుకునే ఏకైక జాతర మేడారం అని మంత్రి సీతక్క అన్నారు. శనివారం మేడారంలో ఆర్టీసీ తాత్కాలిక బస్టాండ్‌ను ప్రారంభించిన మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గతంలో కాలినడకన వచ్చేవారని... ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. గతంలో కంటే డబుల్ బస్సులు ఈసారి 6 వేల బస్సులు ఏర్పాటు చేశామన్నారు. "ఆర్టీసీ ఉద్యోగులకు, అధికారులకు నా విన్నపం ఓపికతో బస్సులు నడపండి, భక్తులతో మర్యాదగా వ్యవహరించాలి. ఆడుతూ పాడుతూ పని చేయాలని.. ప్రయాణం చేసే భక్తులు సంతోషంగా వచ్చి వెళ్లేలా చూడాలి" అని కోరారు. ఈరోజు నుంచి ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని మంత్రి సీతక్క వెల్లడించారు. బస్టాండ్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్, పాల్గొన్న ఆర్టీసీ వరంగల్ ఆర్ ఎం శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు.

## 370 సీట్లు గెలవడమంటే ముఖర్జీకి నివాళి ఇవ్వడమే.. ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీలో బీజేపీ పార్టీకి చెందిన ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఆ మీటింగ్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం ఎలా ప్రచారం చేయాలన్న అంశాలను ఆయన తమ పార్టీ వర్గీయులకు దిశానిర్దేశం చేశారు. పేద ప్రజల కోసం తమ ప్రభుత్వం ఎలా పనిచేసింది, దేశ అభివృద్ధి, ప్రపంచవ్యాప్తంగా భారత ర్యాంకింగ్ ఎలా పెరిగిందన్న అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 370 సీట్లు గెలవడం తమ పార్టీ సిద్ధాంతకర్త శ్యామ ప్రసాద్ ముఖర్జీకి నిజమైన నివాళి అవుతుందన్నారు. ఆర్టికల్ 370ని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించినట్లు మోదీ గుర్తు చేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హక్కులు కల్పించే ఆ ఆర్టికల్‌ను బీజేపీ సర్కారు 2019 ఆగస్టులో రద్దు చేసిన విషయం తెలిసిందే. పోలింగ్ బూత్‌లపై దృష్టిపెట్టాలని ప్రధాని మోదీ తమ పార్టీ ఆఫీస్ బేరర్లను కోరారు.

## అసెంబ్లీ వేదికగా కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'నలభై ఏళ్లుగా రాష్ట్ర, కేంద్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతిపక్ష నాయకుడి పాత్రను సమర్థవంతంగా పోషించాలని, భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నా' అని సీఎం అసెంబ్లీలో ప్రకటించారు. అంతకుముందు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కూడా బీఆర్ఎస్ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆమె గవర్నర్ కార్యాలంయ ప్రతినిధి ద్వారా ఒక లేఖను, పుష్పగుచ్ఛాన్ని పంపించారు. సీఎం కేసీఆర్ తరఫున మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆ లేఖను, పుష్పగుచ్ఛాన్ని అందుకున్నారు.

## ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతం..

**అభినందనలు ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతం.. అభినందనలు తెలిపిన చైర్మన్**

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతమైంది. జీఎస్ఎల్‌వీ- ఎఫ్ 14 వాహక నౌక ద్వారా ఇస్రో ఇన్‌శాట్ డీఎస్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. శ్రీహరికోటలోని షార్ రెండో నెంబర్ లాంచ్‌ప్యాడ్ నుంచి సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం కోసం శుక్రవారం మధ్యాహ్నం 2.05 గంటలకు ప్రారంభమైంది. కౌంట్‌డౌన్ 27.30 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగింది. ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహం ద్వారా వాతావరణ పరిశీలనలను మెరుగుపరిచేందుకు.. భూమి, సముద్ర ఉపరితల వాతావరణం అధ్యయనం చేయనుండగా.. పరిశోధనల కోసం ఇస్రోకు మెరుగైన సమాచారం అందించనున్నది. శాటిలైట్ పదేళ్ల పాటు ఇస్రోకి సేవలు అందించనున్నది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ మాట్లాడుతూ ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించారు. శాస్త్రవేత్తల బృందానికి అభినందనలు తెలిపారు. అనుకున్న విధంగానే ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహాన్ని జీఎల్ఎల్‌వీ-ఎఫ్14 విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టిందని వెల్లడించారు. ఇన్‌శాట్ ప్రయోగం విజయవం తమైందని చెప్పేందుకు సంతోషిస్తున్నానన్నారు. నిర్దేశించి విధంగానే రాకెట్ కక్ష్యలో ప్రవేశించిందని.. ప్రక్రియ అంతా సాఫీగా సాగిం దన్న ఆయన.. మిషన్‌లో పాలుపంచుకున్న శాస్త్రవేత్తలు, సిబ్బంది అందరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఇన్‌శాట్ 3డీఎస్‌తో ఖచ్చితమైన సమాచారం అందుతుందన్నారు. భూ, సముద్ర వాతావరణంపై ఖచితత్వంతో సమాచారం సాధ్యమవుతుందన్నారు. ప్రయోగం విజయవంతంగా నిర్వహించిన ఇస్రో బృందానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అభినందనలు తెలిపారు. అంతరిక్షరంగంలో అనేక విషయాలు సాధించామన్నారు. మోదీ ప్రోత్సాహంతో ఇస్రో వరుస విజయాలు సాధిస్తుందని పేర్కొన్నారు.

## ప్రేమ్ నగర్ బి బ్లాక్ కృష్ణ దేవాలయంలో శ్రీ లక్ష్మి నారాయణ స్వామి సహస్ర సామూహిక కళ్యాణం, గణపతి పూజ, సుదర్శన యాగం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**





లోక కల్యాణం కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో హిందూ ఐక్య ఫౌండేషన్ మరియు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి సహస్ర సామూహిక కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తు వస్తున్నారు ఇందులో భాగంగా మొదటగా భాగ్యనగరం న్యూ హాఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ బి బ్లాక్ శ్రీకృష్ణ దేవాలయము నందు శనివారం రోజు 17-2-2024 తేదీ న శ్రీలక్ష్మీ నారాయణస్వామి సహస్ర సామూహిక కళ్యాణము, గణపతి పూజ మహా శక్తివంతమైన సుదర్శన యాగం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ నారాయణగిరి స్వామీజీ వారు హాజరు కావడం జరిగింది ఈ కళ్యాణ మహోత్సవానికి హిందూ బందువులు హాజరయ్యారు శ్రీకృష్ణ దేవాలయ కమిటీ వారు తమ సంపూర్ణ సహకారాలు అందించి విజయవంతం చేయడం జరిగింది. భక్త మహాశయులు అపూర్వమైన ధార్మిక కార్యక్రమాలలో నిష్టగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.

## ప్రజాభిప్రాయానికి... పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### యాదాద్రి పవర్ ప్లాంట్ లో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రజాభిప్రాయానికి...పకడ్బందీ చర్యలు చేపట్టేందుకు పోలీస్ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుపై ఈ నెల 20న రెండోసారి నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను శనివారం జిల్లా ఎస్పీ చందన దీప్తి పరిశీలించారు. సుమారు 36 వేల కోట్ల రూపాయలతో నిర్మించనున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుపై కేంద్ర పర్యావరణ, హరిత ట్రిబ్యునల్ కొన్ని అభ్యంతరాలను లేవనెత్తి పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వాలంటే మరోసారి ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించాలంటూ పేర్కొన్న నేపథ్యంలో ఈనెల 20వ తారీకున ప్రజాభిప్రాయ సేకరణ కోసం జెన్కో అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. థర్మల్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం విలువైన తమ భూములను కోల్పోయిన రైతులు కొందరు తమకు పరిహారం అందలేదంటూ, అనర్హులకు పరిహార అందజేశారంటూ గత కొన్ని ఏళ్లుగా అనేక ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పూర్తిస్థాయి పరిహారం అందజేయాలంటూ ఆర్డీఓ కార్యాలయం చుట్టూ ఇంకా రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 20న జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో తమ సమస్యలను, డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకు పోతామంటూ తాళ్ల వీరప్పగూడెం, వీర్లపాలెం, నరసాపురం, పుట్టలగడ్డ, శాంతినగర్ తదితర గ్రామాల ప్రజలు కొందరు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సజావుగా సాగేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు చేపట్టేలా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ చందనా దీప్తి ప్రజాభిప్రాయ సేకరణలో పోలీసులు నిర్వహించాల్సిన విధివిధానాలపై అధికారులకు తగు సూచన చేసినట్లు సమాచారం. బారికేడ్ల ఏర్పాటు, ఎంతమంది సిబ్బందిని కేటాయించాలనే విషయాలతోపాటు, ఘర్షణలకు పాల్పడే వారిపై ముందస్తు చర్యలకు సిబ్బందిని ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్.పి రాజశేఖర్ రాజు, వై టిపి ఎస్ డిఎస్పి రవీందర్,సి ఐ కరుణాకర్,రూరల్ సీఐ వీరబాబు, ఎస్ టి ఎఫ్ అధికారులు, జెన్కో ఎస్ ఈ సమ్మయ్య, బుచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.




## సూర్యాపేట డి. యస్. పి. జి. రవి కి శుభాకాంక్షలు తెలిపిన బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు. రెవ. డా. పి. జాన్ మార్క్



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట తాళ్లగడ్డ డి. యస్. పి ఆఫిస్ నందు సూర్యాపేట డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి.రవి కి పాస్టర్స్ పెలోషిప్ గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు వారి కొరకు ప్రత్యేక ప్రార్ధన చేశారు,గౌరవ సలహా దారులు రెవ. డా. పి. జాన్ మార్క్ ఆశీర్వదించరు. సూర్యా పేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.సూర్యాపేట నియోజకవర్గ మరియు పట్టణ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ. ఐ. గాబ్రియేల్ శాలువాతో వారిని సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆర్చ్ బిషప్ యం. పి. హెచ్. హెచ్. మోజెస్,సీనియర్ పాస్టర్ రెవ. డా. రెమడాల రూబెన్,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్, కోశాధికారి శ్యాగ యాకోబు, పట్టణ కోశాధికారి ఆర్. స్పర్జన్ రాజు, పట్టణ కన్వీనర్ పాస్టర్ వి. పిలిఫ్, రెవ. డా. పి. మార్క్, పాస్టర్ కుర్ర అపోలో,పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ కొమ్ము హొసన్నా, పాల్వాయి అజయ్, కొండేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు



**చేర్యాల,ఫిబ్రవరి 17 అక్షిత ప్రతినిధి:**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సీఎం కెసిఆర్ 70 వ జన్మదిన వేడుకల సందర్భంగా,శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం నాగేశ్వరావు ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకోవడం జరిగింది. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ కె చంద్రశేఖర రావు పోరాటాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. అలాగే పదేళ్ల సీఎం కెసిఆర్ పరిపాలనలో ప్రత్యేక పథకాలతోనే ప్రజలకు మేలు జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకు గారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎం బాలు నరసయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి,టౌన్ జెయింట్ సెక్రెటరీ బురగోని తిరుపతి గౌడ్, మాజీ ధర్మకర్త సిద్ధి లింగం గుప్త, మరియు నాయకులు శివ గారి అంజయ్య, మంచాల కొండయ్య, చింతల పరశురాములు, నర్రా ఐలయ్య, పచ్చిమడ్ల మహేందర్ గౌడ్, ఏం మహేందర్, నీరటి ఎల్లయ్య, పాక బాలయ్య, పి భాస్కర్, టి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఖానాపురం హవేలీ సిఐ ని కలిసిన లంక వెంకటేశ్వర్లు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం ఖానాపురం హవేలీ సీఐ భాను ప్రకాష్ ని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా ఇన్చార్జి లంక వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ ఉద్యోగస్తుల జిల్లా ఇంచార్జ్ బి వెంకటేశ్వర్లు మర్యాధపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లంక వెంకటేశ్వర్లు తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ పెట్రో ఫీల్లింగ్ స్టేషన్‌కు మూడు అవార్డులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



తెలంగాణ రాష్ట్ర డీలర్స్ అవార్డ్స్ 2023%--%24 సంవత్సరానికి వరంగల్ కమిషనరేట్ పోలీస్ విభాగం అధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫెర్ సోసైటీ వరంగల్ కాకతీయ ఫిల్లింగ్ స్టేషన్ మూడు అవార్డులను కైవసం చేసుకోని చాంఫియన్ ఆఫ్ చాంఫియన్స్‌గా నిలిచింది. ప్రతి ఏడాది భారత్ పెట్రోలియం సంస్థ డీలర్స్‌కు ప్రకటించే అవార్డుల్లో భాగంగా ఈ ఏడాది వాహనదారులకు అందించే పెట్రోలు, డిజిల్ నాణ్యత, తూనికలు, పెట్రో ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహణలో వరంగల్ టెరిటోరియల్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పెట్రో ఫిల్లింగ్ స్టేషన్ ఉత్తమంగా నిల్వడంతో భారత్ పెట్రోలియం సంస్థ పోలీస్ పెట్రో ఫిల్లింగ్ స్టేషన్‌కు మూడు అవార్డులతో పాటు చాంఫియన్ ఆఫ్ చాంఫియన్స్ షీల్డ్‌ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పెట్రో ఫిల్లింగ్ స్టేషన్ ఇంచార్జ్ సురేంద్రతో పాటు, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ ప్రభాకర్ రెడ్డిలకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేసారు. అనంతరం పెట్రో ఫిల్లింగ్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేస్తూ నాణ్యమైన పెట్రో ఉత్పత్తులను అందజేసి వాహనదారులు అభిమానాన్ని సాధించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఈ పెట్రో ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా ఉపాధి కల్పించడం చాలా సంతోషంగా వుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోచమ్మమైదాన్ జంక్షన్ వద్ద 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి గారు ఘనంగా నిర్వహించి బాణా సంచా పేల్చి భారీ కేక్ ని కట్ చేసి పండ్లను పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో నగేష్,యాకుబ్, విజయరావ్, దయాకర్,ఏజాస్,క్రాంతి, రాజు,బాబు, రాజేందర్,వహేద్, రాజేశ్వర్ రావ్, మధుకర్, సురేష్, ఉదయ్, పవన్, నరేష్,సంపత్, సరళ, మేరీ, జానీ,కిరణ్,ముఖ్య నాయకులు,ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

## వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ అక్షిత బ్యూరో:**

నగరంలోని దేశాయిపేట రోడ్‌లో గల ఒయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం రోజున జన్ను పరంజ్యోతి ఫౌండేషన్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నగరంలో పుట్టి విదేశాలలో స్థిరపడి తన మాతృభూమి ప్రజల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషదాయకంగా ఉందన్నారు. బాల్య దశలో ఉపాధ్యాయులు చెప్పే విషయాల పట్ల శ్రద్ధ వహించినట్లయితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. జన్ను పరంజ్యోతి మాట సలహాదారుడు ప్రదీప్ సామల మాట్లాడారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 800మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనుంజయ్ సేవా కార్యక్రమాల నిమిత్తం లక్ష నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట అధ్యక్షులు గానగోని శ్రీనివాస్, ఇండియా కోఆర్డినేటర్ విజయభాస్కర్ రెడ్డి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జన్ను కిరణ్‌కుమార్, ఒయాసిస్ పూర్వ విద్యార్థులు దినేష్, వైద్యులు చంద్ర, మాదాసి ప్రణయ్, ప్రహర్ష, రిటైర్డ్ ఎంఈవో ఎం.సదానందం, బన్ను అరోగ్యదా సేవ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడారం జాతర లో తాత్కాలిక బస్ స్టాండ్ ప్రారంబించిన మంత్రి సీతక్క



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మేడారంలో ఆర్టీసీ తాత్కాలిక బస్టాండ్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్, పాల్గొన్న ఆర్టీసీ వరంగల్ ఆర్ ఎం శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్. ప్రత్యేక పూజలు నిర్వహించిన సీతక్క. బస్ టికెట్ కౌంటర్స్, క్యూ లైన్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి . ఎస్పీ శబరిష్ ఇతర అధికారులు పాల్గొనగా మంత్రి సీతక్క మాట్లాడుతూపైసా లేకుండా దర్శనం చేసుకునే ఏకైక జాతర మేడారం.గతంలో కాలినడకన వచ్చేవారని.ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పధకంలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం ఏర్పాటు చేసామనిగతంలో కంటే డబుల్ బస్సులు ఈసారి 6 వేల బస్సులు ఏర్పాటు చేసామనిఆర్టీసీ ఉద్యోగులకు, అధికారులకు తను విన్నపము తెలుపుతూ ఓపికతో బస్సులు నడపండి, భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని కోరిన మంత్రి సీతక్క.ఆడుతూ పాడుతూ పని చేయాలనీ ప్రయాణం చేసే భక్తులు సంతోషంగా వచ్చి వెళ్లేలా చూడాలనీ నేటి నుండే శనివారం నుండే ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు.

# ఖిలా వరంగల్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకులు



**వరంగల్,అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన సందర్భంగా జన్మదిన వేడుకలు 38 వ డివిజన్ కార్పొరేటర్ భైరబోయిన ఉమదామోదర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై కేక్ కట్ చేసి తదానంతరం పండ్ల పంపిణి చేసి కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.. ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, డివిజన్ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి చెక్కును అందజేస్తున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

సీ.ఎం. రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్దిబాధిత అన్న మహ్మద్ కలీల్ కి 1,00,000 రూపాయల ఎల్.ఓ.సీ. ఆందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కు చెందిన రహానే సుల్తానా తీవ్ర కడుపునొప్పికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు .వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది .దానికి గాను వారికి 1,00,000(ఒక లక్ష రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ. పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం. సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం. సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తాను అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి ,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధుసాగర్, బంటి ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కాలనీ తెలంగాణ జంక్షన్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకులు.



**వరంగల్, అక్షిత బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఈ రోజు జన్మదిన వేడుకలు 18 వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై కేక్ కట్ చేసి తదానంతరం పండ్ల పంపిణి చేసి కెసిఆర్ కి లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ సార్ అని జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.. ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ , డివిజన్ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కళ సాకారం చేసిన కారణ జన్ముడు కెసిఆర్ జన్మదిన వేడుకలు.. ఎమ్మెల్యే అరేకపుడి గాంధీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

60 ఏళ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను 14 ఏళ్ళల్లో నెరవేర్చిన ఉద్యమ నేత, తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ జాతిపిత,జన హృదయ నేత , తెలంగాణ రాష్ట్ర ప్రధాత,బంగారు తెలంగాణ నిర్మాత,కారణ జన్ముడు, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 వ జన్మదినం సందర్భంగా వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి , ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , కార్పొరేటర్లు శ్రీమతి మాధవరం రోజాదేవి రంగరావు , దొడ్ల వెంకటేష్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ చరిత్ర సృష్టించే ఫలితాలు సాదిస్తుందని జోస్యం చెప్పారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి.



**శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాలి. వి.జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని,సంబంధిత అధికారులకు చేపట్టే అభివృద్ధి పనులపై పక్క ప్రణాళికలు సిద్ధం చేసే విధంగా ఆదేశించాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడే విధంగా తగు చర్యలు చేపట్టాలని శని వారంరోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ని కలిసి వినతిపత్రాన్ని అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అలాగే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని లేదంటే భవిష్యత్ ప్రజా అవసరాలకి, అభివృద్ధి కార్యక్రమాల వినియోగం కోసం భూమి దొరకని పరిస్థితులు ఉంటాయి అని కాబట్టి ఆ పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతీ ప్రభుత్వ అధికారి వారి వారి విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు.

# సిపి నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్స్పెక్టర్లు

**వరంగల్, అక్షిత బ్యూరో**



పరకాల, కేయుసి పోలీస్ స్టేషన్ల నూతన ఇన్స్ స్పెక్టర్లుగా బాధ్యత చేపట్టిన రవిరాజ్, చేరాలు ఇన్స్ స్పెక్టర్లు శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మార్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు.

# పోచమ్మ మైదానం లో కెసిఆర్ జన్మ దిన వేడుకలు నిర్వహించిన కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి

వరంగల్, అక్షిత బ్యూరోబీ

పోచమ్మ మైదాన్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర రత్న హొటల్ ముందు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన సందర్భంగా 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి కేక్ కట్ చేశారు.సంబరాలు జరుపుకున్నరు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్యనాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# అనితర సాధ్యుడు సంక్షేమ సారధి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



**పేటలో ఘనంగా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**- సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

అనితర సాధ్యుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని సూర్యాపేట పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ప్రముక వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ లు అన్నారు.సంక్షేమ సారధి, పేదల పెన్నిధి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అందజేసి దేశానికి దిక్సూచిగా తెలంగాణను తీర్చిదిద్దారని అన్నారు.లి తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా చేయూతనిచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. 14ఏళ్ళు పోరాటం చేసి సావు అంచులకు వెళ్లి సాధించుకున్న తెలంగాణను గత పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాడనీ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదినోత్సవన్ని పురస్కరించుకొని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కుడి భుజంగా ఉన్న మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి మనందరికీ అండగా ఉన్నారని ఆయన మార్గదర్శనంలో మనమంతా ముందుకు సాగుదాం అన్నారు. ప్రజల దీవెనలే కెసిఆర్ కు శ్రీరామరక్ష అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

# తప్పిపోయిన వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించిన మట్టేవాడ పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



రేగొండ మండలం పొనుగోండ్ల గ్రామానికి చెందిన గంపల లచ్చుమ్మ దారి తప్పి నగరానికి చేరిట్లుగా మట్టేవాడ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ విజేందర్ కు సమాచారం రావడంతో సదరు దారి తప్పి వచ్చిన సదరు వృద్ధురాలిని కానిస్టేబుల్ దేవేందర్ చేరదీసి వృద్ధురాలికి భోజనం అందిందించి, రాత్రి వేళ స్థానిక సఖి సెంటర్ ఆశ్రయం కల్పించి నేడు వృద్ధురాలి బంధువులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ స్టేషన్ వచ్చిన వృద్ధురాలి మనవడికి మట్టేవాడ పోలీసులు వృద్ధురాలిని అప్పగించారు.. దారి తప్పి నగరానికి చేరిన వృద్ధురాలిని చెరదీసి బందువులకు అప్పగించడంలో చొరవ చూపిన కానిస్టేబుల్ దేవేందర్ ను వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ, ఇంతేజార్ గంజ్, మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్లు గోపి, పవన్ కుమార్, మల్లయ్య పాల్గొన్నారు.

# శ్రీవాణి మూడవ వర్ధంతి సందర్భంగా అనాదాశ్రమం లో వస్తువులు బహుకరణ

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్షిత ప్రతినిధి**




జట్టా సాగర్,జీవిత భాగస్వామి జట్టా శ్రీవాణి మూడవ వర్ధంతి సందర్భంగా రాయగిరి లోని సహృదయ అనాదాశ్రమంలో కుర్చీలు, నిత్యావసర వస్తువులు దానం చేసిన జట్టా సాగర్ అభినందనీయుడని చిన్న కందుకూరు మాజీ ఉపసర్పంచ్ కల్లేపెల్లి మహేందర్ అన్నారు. శనివారం రాయగిరి శివారులోని సహృదయ అనాదాశ్రమం లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న





ఆయన మాట్లాడుతూ జట్టా సాగర్, తన జీవిత భాగస్వామి శ్రీవాణి జ్ఞాపకార్థం అనాదాశ్రమం లో సుమారు 16 ( ప్లాస్టిక్ ) కుర్చీలు, నిత్యావసర వస్తువులు దానం చేసి, మానవత్వాన్ని చాటుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న కందుకూరు మాజీ వార్డు సభ్యులు సుబ్బురు శ్రీనివాస్, దాత జెట్టా సాగర్, నాయకులు సంజీవ,బండ బిక్షపతి, సుధాకర్ , స్వామి, సంతోష్, శ్రీను, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కులగణన పట్ల హర్షం

## రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర అసెంబ్లీలో కుల గణన చేసేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లోశనివారం సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ బిసి నేతలు పాలాభిషేకం చేశారు. ఎన్నికల హామీని పార్టీ నిలబెట్టేందుకు సాహసం చేసిందని వారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులుపగిడి రాంలింగయ్య, చిరుమరి కృష్ణయ్య, టీ. అర్జున్, పొదిల శ్రీనివాస్, బసవయ్య గౌడ, మెరుగు శ్రీనివాస్, కోట శ్రీనివాస్ లున్నారు.

# బచ్చన్నపేట లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

## జిల్లా మాజీ రైతుబంధు చైర్మన్ రమణారెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) 70 వ పుట్టినరోజు సందర్భంగా జనగాం శాసనసభ్యులు గౌరవనీయులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జనగామ జిల్లా రైతు బందు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి గార్ల ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ వద్ద కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, పంది పెల్లి సిద్ధరాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు గంధ మల్ల నరేందర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి అజీమ్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం బాలరాజు, బోడిగం గోవర్ధన్ రెడ్డి, కవం కరుణాకర్,జిల్లా సందీప్, బొమ్మల సందీప్, ఎండి కైసర్, చారి, మండల నాయకులు , ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవరిసాగుతో రైతులకు వరం

## తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు

## ఆరుతడి పంటల్లో శ్రీవరిదే అగ్రస్థానం

**యాచారం,**

సాగునీటి ఎద్దడితో పాటు తీవ్ర కరువులోనూ శ్రీవరిసాగు వరిపంటను సాగుచేయవచ్చు. తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడిని పొందవచ్చు. అనతి కాలంలోనే రైతులు శ్రీవరి సాగుతో మంచి లాభాలను పొందవచ్చు. ఎంతటి కరువు ప్రాంతాల్లోనైనా శ్రీవరిసాగు పద్ధతితో వరిపంటను సాగుచేయటమే కాదు ఆశించిన స్థాయిలో మంచి లాభాలను పొందవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.ఆరుతడి పంటలతో పాటు, శ్రీవరిసాగు సైతం రైతులను లాభాల బాటపట్టిస్తున్నది. కరువులో సైతం శ్రీవరిసాగుతో వరిపంటను అధికంగా దిగుబడి చేయవచ్చునని అధికారులు సూచిస్తున్నారు. శ్రీవరిసాగు పద్ధతిలో మెళు కువలు పాటిస్తే మంచి పంట దిగుబడిని పొందవచ్చని పేర్కొంటున్నారు. మండలంలో శ్రీవరి సాగును మరింత విస్తరంచేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శ్రీవరి సాగు పై మండల వ్యవసాయాధికారి సందీప్‌కుమార్ సూచించిన సలహాలు, జాగ్రత్తలు ఇలా ఉన్నాయి.

## శ్రీవరిసాగు పొలం తయారీ

సాధారణ వరిలాగే శ్రీవరిసాగుకు పొలం తయారు చేయాలి. వరినాటేందుకు ముందుగా కరిగట్లను సిద్ధం చేసుకుని పొలంలో ఎత్తు పల్లాలులేకుండా పొలం దున్ని సిద్ధం చేసుకోవాలి. పొలం చుట్టూ లోపలి నుంచి చిన్నచిన్న గట్లు వేసుకోవాలి. శ్రీవరిసాగులో పొలం తడిగా, బురదగా పదునుగా ఉండాలి. నీరు ఎక్కువగా నిలువ ఉండకుండా చూసుకోవాలి. నీరు ఎక్కువైతే బయటికి పోవటానికి పొలంలో చిన్నచిన్న లోతైన సేడులను ఏర్పాటు చేసుకుని నాట్లు వేయటానికి పొలం సిద్ధం చేసుకోవాలి.

## నారుమడి తయారు

శ్రీ’ పద్ధతిలో వరినారును 8 నుంచి 12 రోజుల్లో నాటాలి. నారు పెంచటంలో తగిన మెళకువలు పాటించాలి. దీనికోసం రెండుకిలోల మేలిరకం విత్తనాన్ని ఒక సెంటుభూమిలో పలుచగా చల్లి, పెంచితే ఎకరా పొలంలో నాటవచ్చు. భూమిని మెత్తగా దున్ని, దుమ్ము చేసి, కొంచెం ఎత్తుగా తయారుచేసి, దానికి చుట్టు కాలువ తీయాలి. తడి మట్టి జారిపోకుండా నారుమడి చుట్టూ వరిఎండు గడ్డితో కానీ వెదురు బొంగులతో ఊతం ఏర్పాటు చేయాలి. నారుమడి తయారైన తర్వాత పశువుల ఎరువులను ఒక పొరలాగా చల్లాలి.దానిమీద 24గంటలు నానబెట్టి, మండికట్టిన విత్తనాలను పలుచగా చల్లాలి. విత్తనాలపైన పలుచగా పశువుల ఎరువులను వేసి ఉంచాలి. పై నుంచి గడ్డి కప్పి ఉంచాలి. పశువుల ఎరువును వేయాలి. పై నుంచి గడ్డి కప్పి ఉంచాలి. దానిపై రోజూ నీరు చల్లుతూ తడపాలి. ఎనిమిది రోజుల్లో వరినారు రెండు నుంచి మూడు ఆకులతో ధృఢంగా పెరుగుతుంది. నారుమడి నుంచి నారును పాతపద్ధతిలో పీకకుండా మట్టితో సహావేరు చేసి ప్లాస్టిక్ ట్రేలలో పొలానికి నారును తరిలించాలి.

## వరినాట్లు వేసే విధానం

నాట్లు వేసేందుకు తయారుచేసిన పొలంలో 25పొడవు, 25 సెం.మీ. ఎడంగా ముందుగా గీతలు గీసుకోవాలి. గీతలు గీసే ప్రాంతంలో ఒక్కొక్క మొక్కను పైపైగా నాటాలి. బురద మట్టిలో సహా మొక్కలను నాటితే వాటిపై ఒత్తిడిలేకుండా స్థిరంగా బలంగా పెరుగుతాయి. మొక్కలు నాటేటప్పుడు నేల బురదపదునుగా ఉండాలి. మొక్కలను నిటారుగా, జాగ్రత్తగా నాటితేనే పంట మంచి దిగుబడినిస్తుందని నిపుణులు సూచించారు.

## కాలిబాటలు తీసే విధానం..

శ్రీవరిసాగు పద్ధతిలో ప్రతి 25సెం.మీ.నాట్లు వేయుటకు ముందుగాని 15-20 సెం.మీ. వెడల్పు 15-20 సెం.మీ.లోతులో పొలంలో పొలంలో బాటలు తీయాలి. దీని వలన గాలి, వెలుతురుతో పాటు నీరు పెట్టుకోవటానికి వీలుగా ఉంటుంది. దీంతో రైతుపొలంలో అటూఇటూ తిరిగేందుకు సైతం వీలుగా ఉంటుంది. దీంతో చీడపీడలు సైతం పంటను అంతగా ఆశించవు.

## నీరు అందించే పద్ధతి

శ్రీవరిపంటకు సాగునీరందించటంలో చాలా జాగ్రత్త అవసరం. నాటిన వరి పిలకలు బాగా వచ్చేందుకు పొలం తడితడిగా పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. మొక్కల్లల్లో నీరు నిలువకుండా జాగ్రత్త వహించాలి. దీని కోసం ప్రతి రెండుమీటర్లకు 15-20 సెం.మీ. వెడల్పు, 15-20 సెం.మీటర్ల లోతులో సేడులు ఏర్పాటు చేసుకోవాలి. మధ్యమధ్యలో పొలం ఆరితే నీటితో తడుపుతుండాలి. దీంతో పంటవేర్లు ఆరోగ్యంగా బలపడుతాయి. పొలంచుట్టు చిన్నచిన్న ఈనెగట్లు, ఎల్లగట్లు వేసుకోవటం వలన నీటి యాజమాన్యం సక్రమంగా జరుగుతుంది. నీరును పెడుతూ తీయటంతో కలుపు వస్తుందనే భయంతో అధిక నీటిని నిలగడితే పిలకలు రాకుండా పోతాయి. పొలంలో నీటిని బట్టి నీటిని పెట్టడం, తీయటం చేయాలి. తక్కువ నీటితోనే శ్రీవరిసాగు చేయవచ్చును. మూడునాలుగు రోజులకు సాగునీరందిస్తే చాలు శ్రీవరితో అధిక దిగుబడిని పొందవచ్చును.

## కలుపు నివారణ

శ్రీపద్ధతిలో నీరు నిలువకుండా చూడటంతో కలుపు సమస్య అధికంగా ఉంటుంది. కలుపు నివారణకు రోటరీవీడర్‌తో నాటిన పదిరోజులకొకసారి, ఆ తర్వాత పదిరోజులకొకసారి మరో రెండు నుంచి మూడు సార్లు నేలను వీడర్‌తో ముందుకు, వెనక్కి కదిలించటంతో కలుపు మొక్కలు నేలలో కలిసిపోతాయి. రోటరీవీడర్ వాడకటం వలన వేరుకు బాగా ఆక్సిజన్ అందుతుంది. దీంతో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది స్థిరీకరిస్తాయి. దీంతో వీడర్‌ను ఉపయోగించే ముందు నీటిని అధికంగా ఉంచాలి. వీడర్‌కు మట్టి అంటుకోదు. వీడర్ తేలికగా తిరుగుతుంది. లేదంటే మిగిలిన కలుపు మొక్కలను తీసివేయాలి.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

శ్రీవరిసాగులో పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, పిల్లిపెసర, జనుమువంటి సేంద్రియ ఎరువులను వాడటంతో భూసారం బాగా పెరుగుతుంది. పశువుల ఎరువును ఎకరానికి నాలుగు టన్నులను ఉపయోగించాలి. దీంతోపాటు వానపాముల ఎరువులను వాడాలి. రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది. శ్రీవరి పద్ధతిలో 8 నుంచి 12 రోజుల్లో నారు వేర్లు బాగా అభివృద్ధి చెంది, బలంగా పెరుగుతాయి. దీంతో ముప్పై నుంచి యాభై పిలకలు వస్తాయి.

## శ్రీవరితో మంచి లాభాలు

1980లో మడగాస్కర్ అనే దేశంలో శ్రీవరిసాగు పద్ధతిని రూపొందించారు. ఈ సాగు ద్వారా తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి, మంచి లాభాలను పొందవచ్చు. శ్రీవరితో అధికధాన్యం, గడ్డిని పొందవచ్చు. ఈ వరి పంట 7-10 రోజుల ముందే కోతకు వస్తుంది. తక్కువ విత్తన వినియోగంతో పాటు తక్కువ నీటితో పంటను ఎక్కువ సాగుచేసుకోవచ్చును. తక్కువ ఎరువులు, మందుల వినియోగంతో ఎక్కువ గింజలు, ఎక్కువ బియ్యం శ్రీవరి సాగు ద్వారా పొందవచ్చు. ఈదురు గాలులకు, తుఫాన్ గాలులకు వరి పడిపోదు. సూక్ష్మజీవుల అభివృద్ధితో భూసారం పెరుగుతుంది. దీంతో రైతులు శ్రీవరిపై మక్కువ చూపించాలి. మండలంలో శ్రీవరి సాగు విస్తీర్ణానికి రైతులు సహకరించాలి.

# మంత్రిని కలిసిన నీలం మధు ముదిరాజ్...

- బీసీ కులగణనతో బీసీ వర్గాలకు సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం..
- బీసీ గణన నిర్ణయంపై మంత్రికి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు



**అందోలు, అక్షిత ప్రతినిధి :**



రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన యువనేత నీలం మధు ముదిరాజ్ మంత్రి దామోదర రాజనర్సింహా ని శనివారం మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతు నీలం మధు ముదిరాజ్ రాకతో పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపడడంతో పాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు సహకరిస్తుందన్నారు.పటాన్ చెరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నాయకులు, కార్యకర్తలతో ఐక్యమత్యంతో పని చేయాలని సూచించారు. మంత్రి దామోదర సూచనలను విన్న నీలం మధు మంత్రి దామోదర అదేశాలకనుగుణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు. మంత్రి సలహాలు, సూచనలతో అందరిని కలుపుకుని మెదక్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో తన వంతు పాత్రను సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి సహకారంతో ప్రజా పాలనలో బాగస్వామినై ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు సేవ చేస్తానని, పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశాడు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో బీసీ గణన చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. బీసీ గణనతో బీసీ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక న్యాయం జరగడంతో పాటు రాజకీయంగా బీసీలు ఎదగడానికి అవకాశం వస్తుందన్నారు. బీసీ గణన నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి దామోదర రాజనర్సింహ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బీసీ నిర్ణయంతో బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్,నారాయణరెడ్డి,అన్వర్ పటేల్, తిరుమల్ రెడ్డి,సుంకరబోయిన మహేష్,ప్రభు,మల్లేష్,వంశీ, ప్రశాంత్,శంకర్,గోపాల్,అనిల్,నరేష్ ,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన మంత్రి దామోదర్

- నర్సింగ్ కళాశాల ఏర్పాటు పనుల పరిశీలన..





**అందోలు అక్షిత ప్రతినిధి :**

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలను వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మంత్రి కాసేపు ముచ్చటించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలకి అవసరమైన సదుపాయాలను కల్పిస్తామని, కళాశాలకు అవసమైన మేరకు నిధులు మంజూరుచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి అందరితో సరదాగా మాట్లాడుతూ బాగోగులు తెలుసుకోవడంపై విద్యార్థినీలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక మున్సిపాలిటీ కి చెందిన నాయకులతో కలిసి నర్సింగ్ కళాశాల ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అందోలు చెరువును పరిశీలించి మిని ట్యాంక్ బండ్ గా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, హరికృష్ణ గౌడ్, రంగ సురేష్,అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు తోపాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై పరిశీలన







**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలో ఉన్న గోదాములో ఏర్పాటు చేయనున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు.శనివారం ఆమె జిల్లా ఎస్పీ చందన దీప్తి, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులతో కలిసి అని శెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాములో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేసే కౌంటింగ్ కేంద్రంలో 7 నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే .ఇందులో భాగంగా స్ట్రాంగ్ రూములను సైతం ఈ కేంద్రంలోనే ఏర్పాటు చేయనున్నారు. ఇదివరకే 6 స్ట్రాంగ్ రూములు ఉండగా మరో స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ నాయక్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డి ఈ నాగయ్య, ట్రాన్స్కో అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ రోగుల వివరాలు వైద్యారోగ్య శాఖకు ఇవ్వాలి

## డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ కొండల్ రావు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా వ్యాప్తంగా 670 ప్రైవేట్ ఆస్పత్రిలలోని వైద్య సిబ్బందికి ఆయా ఆసుపత్రులలో వచ్చే రోగుల వివరాలను ఆన్ లైన్ లో జిల్లా వైద్యరోగ్య శాఖ కార్యాలయానికి సమాచారం అందించేలా వారికి అవగాహన శిబిరం నిర్వహించినట్లు నల్గొండ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ కొండలరావు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో ని వైద్యారోగ్య శాఖ డివిజన్ కార్యాలయంలో మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో కొండల్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీలు, టీకా వివరాలు డెంగ్యూ, టీబి, తదితర వ్యాధుల చికిత్స కోసం వచ్చే వారి వివరాలను తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి సమర్పించాలన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో శనివారం ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగిందని, మిర్యాలగూడ డివిజన్ స్థాయి ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 3న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుండి 5సంవత్సరాల లోపు 1.59లక్షల పిల్లలకు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు. అదేవిధంగా ఈ నెల 25పాఠశాలలో 1.5లక్షల నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణి చేయనున్నట్టు ఆయన తెలిపారు. అనిమియా కార్యక్రమం కింద 4200 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీలలో పిల్లలకు పరీక్షలు నిర్వహించి వైద్యమం దిస్తున్నామని ఆయన అన్నారు.మిర్యాలగూడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగిన సంఘటనపై విచారణ చేశామని నివేదిక ఉన్నతాధికారులకు అందజేయున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు సంవత్సరానికి రెండుసార్లు వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేస రవి పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**


మిర్యాలగూడలోని షాబునగర్ లో గల సాయి గీత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ గుంటూరు వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ గుంటూరు గీత మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు రఫీ, నసీర్, లతీఫ్, చారి, నాగలక్ష్మి, రజియా, జ్యోతి, అనిత, అషు పాల్గొన్నారు.



# ఖమ్మం ఖిల్లాలో జాఫర్ బావి పునరుద్ధరణ సుందరీకరణ లైటింగ్ ప్రారంభం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం నగరం ఖిల్లాలో రూ. 61.80 లక్షల వ్యయంతో చేపట్టిన స్థానిక ఖిలాలోని జాఫర్ బావి పునరుద్ధరణ సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నగర మేయర్ పునుకొల్లు నీరజ నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మెట్ల మార్గాన్ని లైటింగ్ ని ప్రారంభించారు. చారిత్రక సంపదను పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ సందర్భంగా చేపట్టిన ప్రేరణి నృత్యం ఖవ్వాలి లు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్ కార్పొరేటర్లు ఖమ్మం ఆర్డీవో జి గణేష్ నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితమే 174 భూమిని దక్కించుకున్నాం: సిపిఎం...!

## బచ్చన్నపేటలో విజయోత్సవ సభ ప్రధాన చౌరస్తాలో బాణాసంచా పేల్చిన గుడిసె వాసులు....!!

### సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి....!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని గోపాల్ నగర్ పక్కన గల సర్వే నెంబర్ 174 భూమిని పోరాట ఫలితంగానే విజయం సాధించామని, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. బచ్చన్నపేట ప్రధాన చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న నిర్వాహకులు పెద్ద సంఖ్యలో హాజరై బాంబులు (టపాకాయలు) పేల్చారు. అదేవిధంగా ప్రధాన చౌరస్తా నుండి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ 174 లో గల చింత కింద సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. శనివారం రోజున బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ, 174 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం సిపిఎం పార్టీ పోరాట ఫలితంగానే అని తెలిపారు. గత ప్రభుత్వంలో అధికార బలంగా అక్రమ కేసులు బనాయించారని, అయినా భయపడకుండా పోరాటం చేయడం వల్ల ఈ రోజు ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అన్నారు. ఇప్పుడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ గతంలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ ప్రభుత్వ స్థలంలో గోపాల్ నగర్ లో గ్రామపంచాయతీ లేనందున నూతనంగా సాంక్షన్ అయిన గ్రామపంచాయతీని ఈ 174 లోనే నిర్మించాలని అదేవిధంగా అంగన్వాడి భవనాలను కూడా ఈ ప్లేస్ లో నిర్మించుకోవాలని గోపాల్ నగర్ లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నందున విద్యార్థులు కావలసిన తరగతి గదులను కూడా నిర్మించుకోవాలన్నారు ఈ భూ పోరాటంలో నాలుగైదు గ్రామాల ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. వారందరికి ప్రభుత్వం చొరవ తీసుకొని ఇండ్ల స్థలాలకు పట్టాలి ఇవ్వాలని, లేనిచో మరల సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసి ఇండ్లు నిర్మిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. భూ పోరాటంలో జైలుకు వెళ్లిన వారిని, కేసులు నమోదైన వారిని శాలువాలతో సత్కరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజెందర్, జోగు ప్రకాష్, బొట్ల శేఖర్, బాల్నె వెంకట




మల్లయ్య గౌడ్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నాలాపురం ఎల్లయ్య, ఎడబోయిన రవీందర్ రెడ్డి, బైరగోని బాలరాములు, రామగళ్ళ ఆశోక్, అన్నెబోయిన శ్రీను, అన్నెబోయిన రాజు, గంధమళ్ళ మనోహర్, బొట్టు సూరి, తాడూరి వెంకటమ్మ, భూ పోరాట నాయకులు పర్వతం నర్సింహులు, కడకంచి బాలారాజు, చింతల కరుణాకర్, పర్వతం యాదగిరి, తూర్పాటి యాదగిరి, పత్తి వెంకటయ్య, గంగరబోయిన బుచ్చమ్మ, గంగరబోయిన హరిసరణ, బాచేట్టి శోభ, గంధమళ్ళ నవనీత, రాజమ్మ, హంసవ్వ, కలమ్మ, గొలనుకొండ ఈధమ్మ, ఎల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు సకల ఏర్పాట్లు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఈనెల 21 వ తేదీ నుండి ప్రారంభమయ్యే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మేడారం జాతర నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో శనివారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, జాతరకు ముందుగానే పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారని, జాతర ప్రారంభం కాగానే భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మేడారానికి వచ్చే ప్రతీ ఒక్కరు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా అమ్మవార్ల దర్శనం పూర్తి చేసుకొని సంతోషంతో తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జాతరలో ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విస్తృత స్థాయిలో పోలీస్ బందోబస్తును, చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు. జాతర లో దాదాపు 4800 సి.సి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండి ఆరు వేల బస్సులను మేడారానికి నడుపుతున్నామని, మేడారం లో 55 ఎకరాల విస్తీర్ణంలో తాత్కాలిక బస్ స్టేషన్ ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 18వ తేదీ నుండి 26 వ తేదీ వరకు బస్సులను నడుపుతున్నామని, ఇందుకు దాదాపు 9000 బస్ డ్రైవర్లను నియమించామని వివరించారు. జాతరలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, ఇందుకు గాను ప్రత్యేకంగా 4000 పారిశుధ్య కార్మికులను నియమించామని సి.ఎస్ పేర్కొన్నారు. మేడారాన్ని మొత్తం 8 జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. 5600 మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు వాటి నిర్వహణకు వెయ్యి మందిని నియమించామని తెలిపారు. జాతర సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఏవిధమైన అంతరాయం కలుగకుండా ప్రత్యేకంగా సబ్ స్టేషన్ ఏర్పాట్లు చేశామని చెప్పారు. మేడారం గద్దెలను దర్శించుకునే వారికి క్యూ-లైన్ల ఏర్పాటు పూర్తయిందని, గద్దెల వద్ద నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. జాతర వివరాలను అందించడానికి మేడారం లో ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు తో పాటు ఫోటో ప్రదర్శన కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. జాతరలో ఏవిధమైన ఆహార కల్తీ కాకుండా ఎప్పటికప్పుడు ఆహార పదార్థాలను పరీక్షించడానికి ఫుడ్ చెకింగ్ ఇన్స్పెక్టర్లను నియమించామన్నారు. జాతర సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షించేందుకు గాను ప్రత్యేకంగా ఐదుగురు ఐఏఎస్ అధికారులను హైదరాబాద్ నుండి నియమిస్తున్నామని సి.ఎస్ శాంతి కుమారి వెల్లడించారు. జాతరకు హాజరయ్యే ప్రతీ ఒక్కరు ప్రభుత్వం సూచించే నియమ, నిబంధనలను పాటించి జాతర సజావుగా జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిజిపి రవిగుప్తా, ఎండోమెంట్స్, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ ముఖ్య కార్యదర్శులు శ్రీనివాస రాజు, సందీప్ కుమార్ సుల్తానియా, రిజ్వీ, వాణీ ప్రసాద్, , డిజి ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, కార్యదర్శులు రాహుల్ బొజ్జా, క్రిస్టినా జెడ్ చోంగ్తు, శరత్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ హన్మంతరావు, టీఎస్ ఆర్టీసి ఎండి సజ్జనార్, పంచాయత్ రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, ఎక్సైజ్ కమీషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్లు భూపాలపల్లి, హన్మకొండ, మహబూబాబాద్, వరంగల్, జిల్లా ఎస్పీలు ములుగు, టూరిజం ఎండీ రమేష్ నాయుడు, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపాలెంలో ఘనంగా కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలు

## మెగారక్తదాన శిబిరం,50మంది రక్తదానం





**వేములపల్లి అక్షిత ప్రతినిధి:**

మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో శనివారం మిర్యాలగూడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ,తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మిర్యాలగూడ మాజీఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుతనయుడు ఎన్ బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్ల మోతు సిద్ధార్థలజన్మదినవేడుకలను ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు బాస్కర్ రావు భారీ కేక్ ను కట్ కార్యకర్తలకు స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగారక్తదానశిబిరాన్ని ప్రారంభించి రక్తదాన శిబిరంలో పాల్గొన్న 50 మంది రక్తదాతలను అభినందించి శాలువతో సత్కరించారు. మిర్యాలగూడ ఏరియాఆసుపత్రి బృందం దాతలనుంచి రక్తంసేకరించారు. ఈసందర్బంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ కెసిఆర్ నిండునూరేళు సుఖసంతోషాలతో ఆయురారో గ్యాలతో ఆనందంగా,ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, నాయకు లు చిర్రమల్లయ్యయాదవ్,మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, పేరాల కృపాకర్ రావు,కాట్రగడ్డ రాజగోపాల్ రావు, రేగురి రాము, నక్క నాగరాజు, బంటు రాము, బోయ సైదులు, పుట్టల సందీప్, చిర్ర మల్లేష్, జెర్రిపోతుల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ 70వ జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణము వైదేహి టౌన్ షిప్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదినం సందర్భంగా మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో మిర్యాలగూడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేకు కట్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, శ్రేణులకు కేకు తినిపించి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ గారు నిండు నూరేళు ్ళ సుఖ సంతోషాలతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, డీసీఎంస్ ఛైర్మన్ దుర్గ%శీ%పూడి నారాయణ రెడ్డి, మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, జడ్పీ కొ-అప్షన్ సభ్యులు మోహసిన్ అలీ, మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, ఎంపీపీ బాలాజీ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, చౌగాని బిక్షంగౌడ్, పట్టణ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు షెహనాజ్ బేగం, పట్టణ పార్టీ మహిళా అధ్యక్ష, కార్యదర్శి పెండ్యల పద్మ, కోదాటి రమా, మాజీ ఎంపీపీ జానయ్య, కరీం, కౌన్సిలర్లు ఇలియాస్, వజ్రం, సాధినేని శ్రీనివాసరావు, వడ్డేపల్లి శ్రీనివాస్, మన్నెం శ్రీనివాస రెడ్డి,పశ్య శ్రీనివాస రెడ్డి, భీమలానాయక్, మాజీద్, ఐల వెంకన్న, బాసాని గిరి, ఆయిల్ శ్రీను, శ్రావణ్రెడ్డి, గోవిందరెడ్డి, నాయకులు చంటి, నల్లగ%శీ%తుల నాగభూషణం, యేసు, మిర్యాల మధుసూదన్, పండగ క్రాంతి, సచిన్, చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్లు మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, దుండిగాల శ్రీనివాస్, పేరాల కృపాకర్రావు, చిర్ర మల్లేష్, జెర్రిపోతుల గిరిబాబు, చింతల వెంకటేశ్వర్లు, కొండారపు బ్రదర్స్, అంజి, కామిశెట్టి శ్రీను, చామర్తి వెంకటేశ్వర్లు, అలగుబెల్లి నాగరాజు, వీరనాయక్, రాము, ప్రభాకర్రావు, రామవతరం, రామసింగ్,రవీందర్ నాయక్ మాలవత్, పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దినేష్ యర్రమల్లా, తీరంశెట్టి కోటేశ్వర రావు, కిషన్ నాయక్, వినోద్, అసీమ్, డీసీఎం శేకర్,జక్క నాగేశ్వర రావు,పద్మయ్య, బిక్షా నాయక్, రవినాయక్, సంజీవరెడ్డి, సురేష్ నాయక్, సింగన్న, ముత్తయ్య, శ్రీహరి, సైదానాయక్, చదుర్ల శ్రీనివాస్, తుమ్మల ఏడుకొండలు, గౌతం, వాజీద్, గంగాదర్, రాజు పాల్గొన్నారు.

# పర్యావరణ ప్రజాప్రాయ సేకరణ లేక హామీలు నెరవేర్చాలని విన్నపాలా ?

## సాగర్ సిమెంట్స్ మైనింగ్ విస్తరణ




**అక్షిత న్యూస్, మఠంపల్లి :**





మట్టంపల్లి మండలంలోని సాగర్ సిమెంట్ పరిశ్రమ మైనింగ్ విస్తరణ కొరకు శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. 326.58 హెక్టార్లు విస్తరణ చేపట్టనున్నారని. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడిన వారు ఎక్కువగా విద్య, వైద్యం పట్ల ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.సాగర్ సిమెంట్స్ నందు పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు, పర్యావరణ పరిరక్షణ కొరకు విరివిగా మొక్కలు నాటాలని వారు కోరారని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో 56 మంది తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయంలో ప్రజలు వ్యక్తపరిచిన విషయాలు లైవ్ రికార్డు చేయడం జరిగిందని వాటన్నింటిని యధాతధంగా పర్యావరణ శాఖకు పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎక్కువగా వైద్యం గురించి అడిగారని తప్పకుండా పరిశ్రమల వారితో మాట్లాడి ఆస్పటల్ నిర్మించి క్యాన్సర్ గుండె సంబంధించిన వ్యాధులకు డాక్టర్లను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పర్యావరణ శాఖ అధికారులు రెవెన్యూ సిబ్బంది జాయింట్ గా పరిశ్రమల పరిధిలోని గ్రామాలను గుర్తించి రెడ్ జోన్, గ్రీన్ జోన్లుగా గుర్తించాలన్నారు. సి ఎస్ ఆర్ నిధుల తో చేసిన పనుల యొక్క సూచికలను ఏర్పాటు చేయాలన్నారు. భూ సమస్యల పట్ల పరిష్కార భావంతో మెలగాలన్నారు. పెదవీడుకు చెందిన రైతులు 12 మంది హైకోర్టులో పిటిషన్ వేశారని వారిని నేరుగా ప్రజాభిప్రాయ సేకరణకు పిలిచిన అందుబాటులో రాలేదన్నారు. వారు అవసరమైతే రాతపూర్వకంగా అందించవచ్చున్నారు . పరిశ్రమ తరపున ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రజలు తెలిపిన విధంగా అధికారులు సూచించిన మేరకు విద్య, వైద్యం, ఉపాధి కొరకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. పరిశ్రమల వల్ల ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఉవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్వో సతీష్ కుమార్ ,ఆర్డీవో హుజూర్నగర్ జగదీశ్ రెడ్డి, పర్యావరణ శాఖ ఈఈ సురేష్ బాబు, తాసిల్దార్ మంగ, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# బంగారు తెలంగాణ రూపకర్త కేసీఆర్..

## - తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారు

## - రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి

## కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమం





**అందోలు, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన కొనసాగించి, బంగారు తెలంగాణగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి అన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ చీఫ్ కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని అనాధాశ్రమంలో అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపి తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపాడని తెలిపారు. అనంతరం అనాథ పిల్లలతో మాట్లాడుతూ బాగోగులు తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం చేయకూడదు..

## డి సి హెచ్ ఎస్ సంగారెడ్డి



**అందోలు, అక్షిత ప్రతినిధి :**

వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల్లో నిర్లక్ష్యం చేయకూడదని డిసిహెచ్ఎస్ సంగారెడ్డి సూచించారు. శనివారం జోగిపేట ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అందోల్ నియోజకవర్గం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సొంత నియోజకవర్గం కాబట్టి ఏరియా ఆసుపత్రిలో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యులు అందుబాటులో ఉండి తగు సేవలు అందించాలని ఆయన సూచించారు. డాక్టర్లు, నర్సులు, సిబ్బంది రెగ్యులర్గా విధులకు హాజరుకావాలని ఆయన సూచించారు. కాయకల్ప, లక్షయ, ముస్తాన్ కార్యక్రమాల పట్ల అజాగ్రత్తగా ఉండకూడదన్నారు. వాటిని తప్పనిసరిగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. త్వరలో ఎంక్వస్ (యన్ క్యూ ఏ ఎస్) సెంట్రల్ టీం విజిట్ చేస్తుందని, అప్పటివరకు ఏరియా ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రమేష్, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 10న జనగామలో స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ (ఎస్ఎంహెచ్) సిల్వర్ జూబ్లీ వేడుకను జయప్రదం చేయండి...!



## - ఆత్మీయంగా కలుసు కుందాం.. ఆనందాన్ని పంచుకుందాం...!!

## - అలనాటి గుర్తులను నెమరవేసుకునేందుకు ఎస్ఎంహెచ్ హాస్టల్లో చదివిన విద్యార్థులు ఈ వేడుకకు తరలిరావాలి...!!!

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలో ఎందరో మంది విద్యార్థులకు ఆశ్రయం కల్పించి అనేక అనుభూతులకు, మధుర జ్ఞాపకాలకు కేంద్రమైనది, అందరి కలయికకు, స్నేహానికి నిలయమైనది 1999 సంవత్సరంలో స్టూడెంట్ మానేజ్మెంట్ హాస్టల్ (ఎస్ఎంహెచ్) కళాశాల హాస్టల్ మొదలై ప్రస్తుత ఈ సంవత్సరంతో 25 సంవత్సరా లు కావోస్తున్న సందర్భంగా మార్చి 10న జనగామలో ఎస్ఎంహెచ్ విద్యార్థులతో సిల్వర్ జూబ్లీ వేడుక నిర్వహిస్తున్నామని ఎస్ఎంహెచ్ హాస్టల్ వ్యవస్థాపక పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ నిర్వహణ కమిటీ బాధ్యులు రడపాక ఆదాము, గుర్రం మల్లేశం, జేరిపోతుల రాజశేఖర్, చాట్ల నాగేష్ తెలిపారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో 1999 సంవత్సరం బ్యాచ్లో ఎస్ఎంహెచ్ హాస్టల్లో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం చదువుకున్న హాస్టల్ 25 సంవత్సరాలు కావొస్తున్న సందర్భంగా అందరం ఆత్మీయంగా కలుసుకోవడం కోసం ఒక నిర్ణయం చేయడం జరిగిందని తెలిపారు. హాస్టల్ వ్యవస్థాపక పూర్వ విద్యార్థులు రాడపాక ఆదాము, గుర్రం మల్లేశం, జేరిపోతుల రాజశేఖర్, చాట్ల నాగేష్, గద్దల కిషోర్ కుమార్, గంగాధారి రవీందర్, మేడిపల్లి శ్రీనివాస్, చాడా మల్లేశం, గుర్రం మల్లేశం, తగరపు మనోజ్ కుమార్, కంతి సిద్ధి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నాడు దేవాలయం.. నేడు బొందలగడ్డనా!

## ఎలా అయ్యిందో ఆత్మ పరిశీలన చేసుకోవాలి

## అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం మేడిగడ్డ ఒకనాడు ఒక దేవాలయం అన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, నేడు అదే దేవాలయాన్ని ఒక బొందలగడ్డగా అభివర్ణించడం విచారకరమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ బొందల గడ్డగా ఎలా అయ్యిందో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. మేడిగడ్డ దేవాలయం అప్పుడే బొందలగడ్డ ఎందుకు అయ్యిందో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖపై శ్వేత పత్రం విడుదల సందర్భంగా శాసనసభలో జరిగిన చర్చలో మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. ప్రతిపక్ష నేత కేసిఆర్ శాసనసభకు వచ్చి ఉంటే బాగుండేది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభం నుంచి ముగింపు వరకు ఆయనే ఉన్నారు. కాళేశ్వరం శిల్పాన్ని చెక్కిన కేసీఆర్ ఈ రోజు శాసనసభలో ఉండి ఉంటే భీటలు వారిన పిల్లర్లకు, శిల్పానికి సొల్యూషన్ ఇచ్చేవారేమో. అందుకే కేసీఆర్ సభలో ఉండాలని కోరుకున్నాం. కాని ఆయన సభలో రాకపోవడం దురదృష్టకరం, విచారకరం. సభకు వచ్చి ఎందుకు వివరణ ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. కాళేశ్వరం అంటే బ్యారేజీలు, రిజర్వాయర్లు, సబ్‌స్టేషన్లు, పంప్ హౌస్‌లు, కిలోమీటర్ల సొరంగాలు అని చెప్పేవాళ్లకు ఒకటే చెప్పదలుచుకున్నాం. కాళేశ్వరం అనే సమహారానికి బేస్ ఎక్కడ అని ఒకసారి ఆలోచించుకోండి. ఈ ప్రాజెక్టుకు పునాది మేడిగడ్డ అనే విషయాన్ని గుర్తించుకోవాలి. మేడిగడ్డలో పిల్లర్లు కుంగిపోయాయి. దీని తర్వాత అన్నారం బ్యారేజీలో బుడగలు వస్తున్నాయి. ఆ తర్వాత ఉన్న సుందిళ్ల బ్యారేజీలో సిపేజ్ మొదల్కొంది. పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వం నీళ్లు ఇవ్వడం లేదని మా మీద నిందలు మోపుతున్నారు. నేను ఉంటే గోదావరి నుంచి నీళ్లు ఎత్తిపోసి ఇచ్చేవాడినని ఈ ప్రభుత్వానికి చేత కావడం లేదని నల్గొండ సభలో ప్రతిపక్ష నేత కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదం. అక్టోబర్ 21న మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయాయి. అప్పటినుంచి డిసెంబర్ ఆరవ తేదీ వరకు కేసీఆర్ అపధర్మ ముఖ్యమంత్రిగా 46 రోజులపాటు ఉన్నారు. ఈ 46 రోజుల్లో ఆయన ఎన్ని నీళ్లు ఎత్తిపోసి రిజర్వాయర్లు నింపారో చెప్పాలి. అప్పుడు ఎందుకు నీళ్లు ఎత్తిపోయలేదు అని ప్రశ్నించారు. 2017లో కేసీఆర్ అధ్యక్షతన ప్రగతి భవన్‌లో జరిగిన ఇరిగేషన్ సమావేశంలోనే అవినీతికి బీజం పడిరది ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా హరీష్ రావు కూడా పాల్గొన్నారు. ప్రాజెక్టు స్వరూపాన్ని మార్చివేసి ఇష్టానుసారంగా అంచనాలు పెంచారు. కాళేశ్వరానికి సంబంధించి రెండు చోట్ల రిజర్వాయర్లు కట్టారు కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఒక రిజర్వాయర్‌ను కూడా ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. ఉమ్మడి పాలనలో తెలంగాణకు అన్యాయం జరిగిందనే ప్రత్యేక తెలంగాణను తెచ్చుకున్నాం. ఇప్పుడు కూడా ఉమ్మడి పాలన గురించి మాట్లాడడం సరికాదు. కొత్త ప్రభుత్వంలో మమ్మల్ని విమర్శించడానికి మీకు ఒక అంశం కూడా లేదు. ఆత్రుతగా ప్రాజెక్టు కట్టకుండా నాణ్యంగా కట్టివుంటే లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ల ముందే భారీ నష్టం కన్పిస్తుంటే కూడా బీఆర్ఎస్ నేతలు తప్పు ఒప్పుకోవట్లేదని విమర్శించారు.కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై ఏం చేయాలనే దానిపై మేము మీ మాదిరిగా హడావుడిగా ఆత్రుత పడదలచుకోలేదు. చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నాము మీ మాదిరిగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజలకు నష్టం చేయబోము అని అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
www.aakshitha.com



# హాలీవుడ్ రేంజ్‌కి తగ్గేలా లేదు..

బాహుబలి సిరీస్, ఆర్ఆర్ఆర్‌ల తర్వాత రాజమౌళి పంథా మార్చారు. మారిన ఇమేజ్‌నూ, మార్కెట్‌నూ దృష్టిలోపెట్టుకొని, స్థాయికి తగ్గట్టు అడుగులు వేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. మహేశ్‌బాబుతో ఆయన రూపొందించనున్న సినిమాకు సంబంధించి ప్రతి విషయంలోనూ ఆచితూచి అడుగులేస్తున్నారట దర్శకధీరుడు. ఈ సినిమా స్క్రిప్ట్‌వర్క్ ఇప్పటికే పూర్తికావచ్చిందని సమాచారం. ఇక అధికారికంగా ప్రకటించి, షూటింగ్ మొదలపెట్టడమే తరువాయి. దీనికోసం అమెరికాకు చెందిన ఓ క్యాస్టింగ్ ఏజెన్సీతో రాజమౌళి చర్చలు జరిపారన్నది తాజా వార్త. అలాగే ఇందులోని పాత్రధారుల విషయంలోనూ రకరకాల పేర్లు వినిపిస్తున్నాయి.





# దసరాకు రానున్న దేవర

ఎన్టీఆర్ నటిస్తున్న తాజా చిత్రం 'దేవర' దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ విషయాన్ని మేకర్స్ శుక్రవారం ప్రకటించారు. తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌లో ఎన్టీఆర్ రౌద్రరసపూరితంగా కనిపిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దసరా బరిలో ఈ సినిమా వస్తుండటంతో ఎన్టీఆర్ అభిమానులు సంబరపడిపోతున్నారు. తీర ప్రాంత నేపథ్య కథాంశంతో భారీ యాక్షన్ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఎర్ర సముద్రం నేపథ్యంలో విడుదల చేసిన ఈ చిత్ర ఫస్ట్‌గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రత్నవేలు, సంగీతం: అనిరుధ్ రవిచందర్, ప్రొడక్షన్ డిజైనర్: సాబు సిరిల్, రచనా-దర్శకత్వం: కొరటాల శివ.





# శ్రద్ధా దాస్ అందాల మెరుపులు.. పిక్స్ వేరే లెవల్

# జీవితసారాన్ని ప్రబోధించిన స్ఫూర్తి ప్రదాత ఆయన..

'విజయాన్ని తలకెక్కించుకోకూడదు.. అపజయాన్ని మనసుకు తీసుకోకూడదు.. అలా చేస్తే అవి మనల్ని కిందకు లాగేస్తాయి. ఏ స్థాయిలో వున్నా నిలబడ్డ నేలను గౌరవించు. అదే నిన్ను ఉన్నతుడ్ని చేస్తుంది' అని ఓ సందర్భంలో ముకేష్ అంబానీ నాకు చెప్పారు. దాన్ని తూచా తప్పక పాటిస్తున్నాను. జీవితసారాన్ని బోధించి నాలో స్ఫూర్తిని నింపిన గొప్ప వ్యక్తి ముకేష్ అంబానీ' అన్నారు రణ్‌బీర్‌కపూర్. గత ఏడాది సినిమా రంగానికి చేసిన కృషికిగాను 'మహరాష్ట్రియన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్నారు రణ్‌బీర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'నేను మంచి పౌరునిగా, కుటుంబం విషయంలో బాధ్యత గల ఫ్యామిలీ పర్సన్‌గా ఉన్నానంటే కారణం ముకేష్ అంబానీ సార్. ఆయన నాకు స్ఫూర్తి.





# అప్పుడు సరోజ.. ఇప్పుడు శీలావతి?

'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' తర్వాత అనుష్క నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు. కథల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరించడమే ఈ జాప్యానికి కారణం అని తెలుస్తున్నది. ఎట్టకేలకు స్వీటీ ఓ చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. కథను ఓకే చేయడమేకాక, గప్‌చిప్‌గా షూటింగ్ కూడా కానిచ్చేస్తున్నది. ఇంతకీ ఆ సినిమా ఏంటా! అనుకుంటున్నారా? అనుష్కతో 'వేదం' లాంటి గొప్ప సినిమాను తెరకెక్కించిన క్రిష్ దర్శకత్వంలో మళ్లీ ఓ సినిమా చేస్తున్నది అనుష్క.

# చెక్ పోస్ట్ వద్ద గట్టి నిఘా

## వాడపల్లి పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన డిఎస్పి







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రాజు శనివారం వాడపల్లి పోలీస్ స్టేషన్ ను, సరిహద్దు చెక్ పోస్ట్ లను పరిశీలించారు. అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, ఎలాంటి అక్రమ దందాలు ముఖ్యంగా పిడి ఎస్ బియ్యం, గంజాయి, మద్యం రవాణా జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు పునరుద్ధరించాలని, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఆయన వెంట రూరల్ సీఐ వీరబాబు, ఎస్సై ఇరుగు రవికుమార్,సిబ్బంది ఉన్నారు.

# సీపీఐ సభ్యత్వ పునరుద్ధరణ సమావేశం షాపూర్ లో.. - కమ్యూనిస్టు గా జీవించడం గొప్ప

## సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ లోసీపీఐ సభ్యత్వ పునరుద్ధరణ సమావేశం శనివారం. షాపూర్ నగర్ హమాలి అడ్డ వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించగా సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్,సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బూర్జువా పార్టీలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల మధ్య వస్తాయని, ఆయా పార్టీల నాయకులు ఇన్సూరెన్స్ పేరు చెప్పి సభ్యత్వం చెపిస్తాయని కానీ సీపీఐ పార్టీ మాత్రం ఎలాంటి ఆశలు చూపకుండా కచ్చితంగా. లేవి కట్టితేనే సభ్యత్వం ఇస్తుందని అలాంటి నియమ నిబద్ధత కలిగి సభ్యత్వం తీసుకోవడం చాలా గొప్ప అని అలాంటి పార్టీ కార్యకర్తలుగా కొనసాగడం గర్వ పడాల్సిన విషయమని అన్నారు.ఎన్నికల్లో బీజేపీ మతం దేవుడు పేరు తప్ప నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని కానీ,ప్రజలకు భారమవుతున్న టాక్స్ ను తగ్గిస్తామని కానీ,ఉద్యోగం కల్పిస్తామని కానీ చెప్పకుండా కేవలం రాముడు,మతం పేరిట రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాముడి గుడి కట్టామని గొప్పలు చెపుతున్న మోడీ మీడియా అది బాబ్రీ మస్జీద్ కూల్చిన 3 కిలోమీటర్ల పక్కన కట్టి ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. మోడీ మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తీసివేసి సనాతన ధర్మం పేరిట ప్రజలను బానిసలుగా చూసే ప్రమాదం పొంచి ఉందని కావున వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడగొట్టడానికి సీపీఐ కార్యకర్తలు పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాము,శాఖ సభ్యులు జార్జ్,సుంకిరెడ్డి, నర్సింహారెడ్డి, కనకయ్య,శ్రీనివాస్,గురప్ప, కరుణాకర్,శేఖర్,సత్తిరెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రాకు తరలిస్తున్న 30 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో శనివారం తెల్లవారుజామున ఆంధ్రకు అక్రమంగా పి డి ఎస్ బియాన్ని రవాణా చేస్తున్న వాహనాన్ని పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున నార్కట్పల్లి- అద్దంకి రహదారిపై గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా వాహనం కనిపించడంతో వాహనాన్ని నిలిపివేయాలంటూ కోరినప్పటికీ, డ్రైవర్ వాహనాన్ని అదే స్పీడ్ తో పారిపోయేందుకు ప్రయత్నించగా వెంటాడిన పోలీసులు వాడపల్లి శివారు ప్రాంతంలో వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, కదులుతున్న వాహనం నుండి డ్రైవరు కిందకు దూకి పారిపోయాడు. తమ పైకి దూసుకు వస్తున్న వాహనాన్ని తప్పించుకునేందుకు పోలీసులు పక్కకు జరగగా సమీపంలోని చెట్టును ఢీకొని వాహనం నిలిచిపోయిందని సమాచారం. ఈ వాహనం మిర్యాలగూడ మండలంలోని రాయినిపాలెం గ్రామానికి చెందిన బొలెరో వాహనంగా తెలిసింది.అందులోని 30 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని, వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతామని, నేరస్థులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# జన్వాడ గ్రామంలో క్రైస్తవులపై, చర్చిపై దాడి చేసిన కారకులను అరెస్ట్ చేసి శిక్షించాలి....

- దళిత సాలిడారిటీ మూవ్మెంట్ (డిఎస్ఎం) నాయకుల డిమాండ్....
- పాస్టర్ల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు నల్ల జాన్....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జన్వాడ గ్రామంలో క్రైస్తవులపై, చర్చిపై దాడి చేసిన కారకులను అరెస్ట్ చేసి శిక్షించాలని దళిత సాలిడారిటీ మూవ్మెంట్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పి.జితేందర్, బక్క రవి, పాస్టర్ల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు నల్ల జాన్, బాప్టిస్ట్ పొల సమాజం జనగామ అధ్యక్షుడు షాగ దేవదానం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జనగామ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య కు మేడ్చల్ రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడ గ్రామంలో క్రైస్తవులు ఆరాధించుకునే స్థలం చర్చి పై మరియు క్రైస్తవులపై దాడి చేసిన పలు రాజకీయ పార్టీల ముసుగులో ఉన్న కొందరు దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లాలో శాంతి భద్రతలను చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడ గ్రామంలో క్రైస్తవులు ఆరాధించుకునే స్థలం చర్చి పై మరియు క్రైస్తవులపై దాడి చేసిన పలు రాజకీయ పార్టీల ముసుగులో ఉన్న కొందరు అలాగే మత ఛాందాస వాదులైన ఆర్ఎస్ఎస్ కు చెందిన మరి కొందరు దుండగులు సుమారు మూడు వందల మందికి పైగా ఉన్న వారు మూకుమ్మడిగా జన్వాడ గ్రామ మెథడిస్టు చర్చిలో 200 మందికి పైగా ఉన్న క్రైస్తవులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని దళిత సాలిడారిటీ మూవ్మెంట్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పి.జితేందర్, బక్క రవి, పాస్టర్ల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ పాస్టర్ నల్ల జాన్, బాప్టిస్ట్ పొల సమాజం జనగామ ఫీల్డ్ అధ్యక్షుడు రెవరెండ్ పాస్టర్ శాగ దేవదానం తెలిపారు. ఈ దాడిలో అనేక మంది తీవ్రవంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని కొందరు వికలాంగుల పై కూడా దుండగులు విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు కారకులను ప్రభుత్వం వెంటనే గుర్తించి చట్టపరంగా శిక్షించి, బాధితులకు ప్రభుత్వం వైద్య చికిత్సలు అందజేసి, ప్రభుత్వం నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దుర్ఘటన లపై ప్రభుత్వం వెంటనే స్పందించి బహిరంగం గానే ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ సంఘటనకు గురైన బాధిత ప్రజలను, స్థలాన్ని పరిశీలించడానికి మొదటగా వెళ్లిన బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ ను ప్రభుత్వం అరెస్టు చేయించడం సరైంది కాదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో గాని, రాష్ట్రంలో గాని, జిల్లాలో గాని, మండలాల్లో గాని, గ్రామాలలో గాని, మరే ఇతర స్థలాల్లో గాని ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నామ న్నారు. విభిన్న మతాలు కలిగిన తెలుగు రాష్ట్రాల్లో మతాల మధ్య ఘర్షణలు సృష్టించే విధంగా కొన్ని అరాచక శక్తులు సోషల్ మీడియా కేంద్రంగా ప్రచారం చేస్తున్నాయని వాటి వల్ల స్థానికంగా కూడా అల్లర్లు జరిగే అవకాశం ఉన్నది కావున యు ట్యూబ్ కేంద్రంగా ఒక వర్గం వారు పలు మత విశ్వాసాలను అవమానించే ప్రయత్నం చేస్తున్న వ్యక్తుల పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాలో మత సామరస్యాన్ని కాపాడగలరని తమరి ద్వారా దళిత సాలిడారిటీ మూవ్మెంట్ ఇండియా ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎం రాష్ట్ర జాయింట్ సెక్రటర్ గొర్రె దాసు, జిల్లా నాయకులు బొట్ల నాగేష్, పాలమాకుల జీవితేష్, రామగల్ల వెంకటేష్, పానుగంటి ప్రవీణ్, బక్క శ్రీను, కాల్విన్ పాల్గొన్నారు.

# జోగిపేటకు పూర్వ వైభవం తీసుకువస్తా..

- వ్యాపార రంగం పరుగులు పెట్టేలా ముందుకు...
- త్వరలో అంజమ్రి - జోగిపేట మధ్య వంతెన నిర్మాణానికి శంకుస్థాపన
- జోగిపేట ప్రాంతంలో ప్యాక్టరీల ఏర్పాటు చేసి..యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా...
- అందోలు పెద్ద చెరువును మినీ ట్యాంకుబండ్గా తీర్చిదిద్దుతాం..
- రాష్ట్ర వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ



**అందోలు,అక్షిత ప్రతినిధి :**

జోగిపేట-అందోల్ ప్రాంతానికి ఓ చరిత్ర ఉందని బైపాస్రోడ్డు నిర్మాణం వల్ల జోగిపేటలో మార్కెటింగ్,వ్యాపారాలు తగ్గిపోయాయని మళ్లీ జోగిపేటకు పూర్వవైభవం తీసుకువస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం జోగిపేటలోని వాసవీ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జోగిపేటలోని ఆర్యవైశ్య



భవనాన్ని మరింతగా అభివద్ది చేస్తూ, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకుగాను రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ సందర్భంగా మహిళా ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందోలు ప్రాంతం మా కుటుంబాన్ని 40 ఏళ్లుగా ఆదరిస్తున్నారని, అందోలు ప్రజలకు రుణపడి ఉంటానని ఈ ప్రాంత అభివృద్ధిపై మాకు బాధ్యత ఉందన్నారు. గతంలో తాను ఏ శాఖ చేపట్టిన శాఖకు సంబందించిన అభివృద్ధి పనులను చేపట్టానన్నారు. విద్యాశాఖ మంత్రిగా జెఎన్టీయూ, మహిళ డిగ్రీ కళాశాల,పాలిటెక్నిక్ళాశాల, మహిళ పీజీ కళాశాల, మోడల్ స్కూల్స్, కస్తూర్భగాంధీ పాఠశాలలను, తన హయాంలోనే ఏర్పాటుచేసి విద్యహబ్ తీర్చినట్లు గుర్తుచేశారు. సింగూరు జలాలను కోసం దీక్ష చేపట్టి 40 వేల ఎకరాలకు సింగూరు జలాలను సాగునీటిని అందించడం జరిగిందన్నారు. సంగుపేట నుండి బైపాస్ రోడ్డు నిర్మాణంతో జోగిపేటలో వ్యాపారాలు 40 శాతం తగ్గాయన్నారు. మళ్లీ వ్యాపార రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని, అందుకోసం జోగిపేట అజ్జమతి ల మధ్య వంతెన నిర్మించి కొంత వరకైనా నష్టం పూరించాలన్నదే నా ఉద్దేశమని ఈ వంతెన నిర్మాణం కోసం రూ.80 కోట్లు మంజూరు చేయించానని, త్వరలోనే ఈ వంతెనకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. వంతెన నిర్మాణంతో సుమారుగా 40 గ్రామాల ప్రజలు జోగిపేటకు వివిధ పనుల నిమిత్తం వచ్చే అవకాశం ఉందని దీని ద్వారా మళ్లీ వ్యాపారం పెరుగుతుందన్నారు. అందోలు నియోజకవర్గ పరిధిలో ఐదు ఫ్యాక్టరీలను ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి నిరూద్యోగ సమస్య తీర్చాలనే ఆలోచన ఉందని మంత్రి దామోదర్ అన్నారు.

**- అందోలు చెరువును మినీ ట్యాంకు బండ్గా తీర్చిదిద్దుతాం..**

సిద్దిపేట చెరువుకు ధీటుగా అందోలు పెద్ద చెరువును సుందరీకరణంగా మినీ ట్యాంకు బండ్గా తీర్చిదిదుతామని అందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించామని మంత్రి తెలిపారు. బోటింగ్ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యటకుల కోసం పాత ఐబి బంగ్లాను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెూటల్ నిర్మాణం చేపడతామన్నారు. చెరువు కట్టపై లైట్ల ఏర్పాటు, బెంచీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**- జోగిపేట ప్రాంత పరిధిని విస్తరిస్తాం..**

**జోగిపేట ప్రాంత పరిధిని సంగుపేట నుండి అన్నసాగర్ వరకు మరింత విస్తరింప జేసి అభివృద్ధి చేసుకుందామన్నారు.**



అందోలు శివారులోని ప్రభుత్వ స్థలంలో నర్సింగ్ కళాశాలతో పాటు 150 పడకల ఆసుపత్రిని నిర్మాణం చేస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. సంగుపేట వద్ద ఏర్పాటు చేయడం ద్వారా సంగుపేట నుండి అన్నసాగర్ వరకు అభివృద్ధి జరిగేలా డివైడర్ తో పాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటు,రోడ్డును మరింత వెడల్పుచేయండం అభివద్ది చెందే అవకాశం ఉంటుందన్నారు. అక్కడ నిర్మిస్తున్నామన్నారు. జోగిపేటకు దూరంగా అందోలు శివారులో నిర్మించడం ద్వారా ఎలా అభివృద్ధి చెదుతుందనే అపోహ వద్దని జోగిపేట పరిధిని విస్తరింప చేయడం ద్వారా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. జోగిపేటలో వాసవీమాత దేవాలయ నిర్మాణానికి అవసరమైన స్థలం విషయంలో ఉన్న వివాదాన్ని పరిష్కరించుకుందామని తెలిపారు.జోగిపేట క్లాక్ టవర్ నుండి ఎర్రారం వరకు రోడ్డు నిర్మాణం పలు సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పాండు, డిప్యూటీ తహసీల్దారు మధుకర్రెడ్డి, కౌన్సిలర్ రంగ సురేష్, ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు గోలి పద్మ, సంఘం నాయకులు ప్రేమ్కుమార్, శంకర్, ఎం.మల్లిఖార్జున్, పెంద్యాల రాములు, రంగ హరి, ప్రసాద్, మదిరె మురళీ, కౌన్సిలర్లు సురేందర్గౌడ్, చిట్టిబాబు,శంకర్, నాగరాజు, రేఖాప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**-రూ. 300 కోట్లతో సింగూర్ అభివృద్ధి...**

తాన హాయాంలో సింగూర్ జలాలను నియోజకవర్గంలోని 40 వేల ఎకరాలకు సేద్యానికి అందించడానికి కాలువ నిర్మాణం చేపట్టి చెరువులను నింపామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి కాలువలు అక్కడక్కడ పూడికపోతున్నాయని, కాలువలకు రిబిట్మెంట్ పనులను చేపట్టేందుకు, సింగూర్ పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు గాను రూ. 300 కోట్ల నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ నిధులు మంజూరైన వెంటనే ఆ పనులను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.

- 29న నేను మామను కాబోతున్న..
- నా కూతురు పెళ్లికి రండి ఆశీర్వదించండి..
- కుల సంఘాలకు, పార్టీ -శ్రేణులకు పెళ్లి కార్డు అందజేసిన మంత్రి దామోదర్

ఫిబ్రవరి 29 న నేను మామను కాబోతున్నానని, నా కూతురు పెళ్లికి అందరూ రావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు. శనివారం జోగిపేటలో పర్యటన సందర్భంగా మంత్రి ఆయా కుల సంఘాల నాయకులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, వ్యాపారస్తులతో పాటు జర్నలిస్టు సంఘాల నాయకులకు తన కూతురు త్రిష పెళ్లి పత్రికను.ఆశీర్వదించండి:

మా కుటుంబాన్ని ఆదరిస్తున్న అందోలు నియోజకవర్గ ప్రజల దీవేనలు నా కూతురుపై కూడా ఉండాలని మంత్రి అన్నారు. ఈ నెల 29న హైదరాబాద్లో నా కూతురు త్రిష వివాహం ఉందని, మార్చి 3న సుల్తాన్పూర్ వద్ద విందును ఏర్పాటు చేశామన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు...




వార్త 3లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 18 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8


# ప్రజలంతా పాడిపంటలతో వర్ధిల్లాలి

## కన్నుల పండువగా కల్యాణోత్సవం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజలు పాడి పంటలతో , సుఖ సంతోషాలతో , ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు శనివారం ఆయన నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం, చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చెరువు గట్టు గ్రామంలోని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారు జామున కల్యాణోత్సవం కన్నుల పండుగగా వైభవంగా జరిగింది. ప్రధాన ఆలయం నుంచి స్వామి వారిని, అమ్మవారిని నంది వాహనంపై మంగళవాయిద్యాలు, భజనల మధ్య కల్యాణ మండపం వద్దకు తీసుకొచ్చారు. వేద పండితులు వేద మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణ తంతు జరిపించారు. స్వామి వారికి మంత్రి శేష వస్త్రాలు సమర్పించారు. . ఈ సందర్భంగా ...మిగతా 2లో



# కేసీఆర్ జన్మదిన వేడుకలు

వార్త 8లో



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వార్త 8లో



# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ కౌన్సిలర్

## సొంత కోటికి చేరుకున్న మరో కౌన్సిలర్

## ఇరువురిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ 24 వ వార్డు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ జెర్కొని బాల్ రాజ్ శనివారం రోజున అసెంబ్లీ వద్ద ...మిగతా 2లో

# ఖమ్మం మహిళా ప్రాంగణం నర్సింగ్ విధ్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

శుక్రవారం విడుదల చేసిన నర్సింగ్ ఎంపీహెచ్ డబ్ల్యు ఫలితాల్లో స్థానిక మహిళా ప్రాంగణం నుండి రాష్ట్ర స్థాయిలో 2 వ 4 వ ర్యాంకులు సాధించిన విద్యార్థులు బైరం రచన సాలవాధి మనీల లను నూతన కలెక్టరేట్ లో శనివారం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అభినందించారు. జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులు కూడా మహిళా ప్రాంగణం విద్యార్థులే కైవసం చేసుకోవడాన్ని కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులు ఈ విజయాన్ని అందుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించి మంచి విద్యా వసతులు కలుగచేసిన జిల్లా ప్రాంగణం అధికారిణి వేల్పుల విజేతను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణం విద్యార్థినులు సిబ్బంది నాగ సరస్వతి స్పందన మల్లిక హిమాబిందు రమేష్ విజయ్ కుమార్ సుకన్య లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు

**అక్షిత న్యూస్ మాదుగుల పల్లి:**

ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నా ట్రాక్టర్ పై కేసు నమోదు చేసిన ఘటన మాడ్గులపల్లి మండల కేంద్రం లో జరిగింది ఎస్సై కైగూరి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆగమోత్కూర్ గ్రామ శివారు వాగులో అక్రమంగా ఇసుక లోడ్ చేస్తున్న 9347 నెంబర్ గల ట్రాక్టర్ తనిఖీ చెయ్యగా ఏలాంటి అనుమతి పత్రాలు లేకపోవడం వల్ల ట్రాక్టర్ డ్రైవర్ జక్కల మధు తన యొక్క ట్రాక్టర్ లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు అని తెలిసి స్టేషన్ కి తీసుకొచ్చి కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ఎస్సై నరేష్ తెలిపారు.



# యువనేత సిద్దార్థ పుట్టినరోజు వేడుకలు

వార్త 8లో

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ కౌన్సిలర్

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చైర్మన్ కప్పరి స్రవంతి చందుపై అవిశ్వాస పరీక్ష వీగడంతో జెర్కొని బాలరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు, అదే బాటలో మరి కొంత మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ పంది శంకరయ్య బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కానీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ కప్పరి స్రవంతి చందుపై అవిశ్వాస పరీక్ష సమయంలో శనివారం నాడు సొంత గూటికి పదో వార్డ్ కౌన్సిలర్ పంది శంకరయ్య చేరుకున్నారు. ఇరువురి కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి. పంది శంకరయ్య, జెర్కొని బాలరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బి ఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, కప్పరి లక్ష్మయ్య, బర్ల జగన్, ఫిరోజ్, పీర్లపల్లి వెంకటరెడ్డి, కప్పరి రాజు, సొప్పరి టోనీ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు

**అక్షిత న్యూస్ రాయపర్తి**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకలను రాయపర్తి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ప్యాక్ చైర్మన్ కుందూరు రామ్ చంద్ర రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్ గబ్బేట బాబు రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య ఎంపీటీసీ ఐత రామ్ చందర్ మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశీ నాథం ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్ రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి ఎండీ అక్బర్ చిన్నాల ఉప్పలయ్య యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి చందు సతీష్ పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉబ్బని సింహాద్రి పార్టీ ముఖ్య నాయకులు రావుల వెంకట్ రెడ్డి సదా శ్రీనివాస్ గుడ్ల గురునాథమ్ మైస వెంకటేశం డెక్కవిజయ్ రాజు రామచంద్రు నరేష్ బాబు పాల్గొన్నారు.

# మన ఇంట్లోనే చెత్తను వేరు చేద్దాం వృద్ధాలను వేరు చేసి పద్ధతులు పాటిద్దాం...




**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ తాండా టూ లో 27 వార్డులో కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం తడి పొడి హానికర చెత్తను వేరు చేసి ప్రతి వీధిలోకి వచ్చే స్వచ్ఛ ఆటోలకు ప్రజలు అందజేయాలని కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం. మాట్లాడుతూ ప్రతి ఇంట్లో రెండు రకాల చెత్తను తప్పనిసరిగా వేరు చేసే దాన్ని మళ్ళీ ఉపయోగించి తెచ్చే ఎందుకు అవకాశం ఉంటుందన్నారు చెత్తను డ్రైనేజీ మోరీలలో బహిరంగ ప్రదేశాలలో పడేయడం వల్ల దోమలు పెరిగే అవకాశం ఉంది ప్రజల రోగాల బారిన పడతారని అన్నారు. రిసోర్సు పర్సన్ మెగావత్ శాంత మాట్లాడుతూ. తడి పొడి కనికర చెత్తను వేరుచేసి ప్రతి వీధిలోకి వచ్చే స్వచ్ఛ లకు ప్రజలు అందులో వేయాలని.. తండా కాలనీలో అక్కడక్కడ చెత్త మూటలు. బహిర్గతంగా. వేస్తే ఆ చెత్త దుర్వాసనకు రోగాల బారిన పడే అవకాశం ఉన్నదని నా చెత్త నా బాధ్యత అనే మనం గుర్తుంచుకోవాలి తండా లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం అన్నారు. శంకర్ చౌహాన్ నాయక్. బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ మెగావత్ శాంతా మంజుల, రెడ్డి నాయక్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు..



**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

దుండిగల్ పురపాలక పరిధి గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ. వైస్ చైర్మన్ తుడుం పద్మారావు. ఈ కార్యక్రమంలో దుండిగల్ పురపాలక కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు...దచీశీఅవ౧



# ప్రజలంతా పాడిపంటలతో వర్ధిల్లాలి





(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాబోయే మూడు నెలల్లో బ్రాహ్మణ వెళ్ళేంల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తామని అన్నారు. మొదటి విడతలో 60 వేల ఎకరాలకు నీటి విడుదల చేస్తామని,అదే రోజు సీఎం రేవంత్ రెడ్డిచే సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. చెరువుగట్టుకు రెండో ఘాట్ రోడ్డు, భక్తులు నిద్రించేందుకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాబోయే కాలంలో బ్రాహ్మణ వెల్లంల, ఎస్ఎల్ బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కరించి పేదల గుండెల్లో ఉంటామని అన్నారు. తెల్లవారుజామున జరిగిన స్వామి వారి కల్యాణ మహోత్సవానికి అలాగే రాబోయే 4 రోజులలో వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మొక్కులు



సమర్పించేందుకు భక్తులకు అనుమతించాలని తెలిపారు. స్వామి వారి ఉత్సవాలు తిలకించేందుకు భక్తులకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపేసి గట్టుపైకి రావాలని, పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారని అందుకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తన సహకారం అందిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కల్యాణోత్సవానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. మునిసిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,ఆర్ డి ఓ రవి, డిఎస్ పి శివరాం రెడ్డి. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, వేద పండితులు బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రమణ్య దీక్షాతావదాని, శివశ్రీ డాక్టర్ పి. నీలకంఠ శివాచార్య, ప్రధాన అర్చకులు డాక్టర్ పి. రామలింగేశ్వర శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాతో పాటు, ఇతర జిల్లాల నుండి దాదాపు లక్ష మంది భక్తులు తరలివచ్చి స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.

# గరిడేపల్లి లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**గరిడేపల్లి అక్షిత న్యూస్**



ఈ రోజు గరిడేపల్లి గ్రామంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు గరిడేపల్లి ఎంపీటీసీ కడియం స్వప్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని జరిపి అరటి పండ్లను పంచారు. అనంతరం ఎంపీటీసీ స్వప్న వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుడు వారిని చల్లగా చూడాలని అన్నారు. తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, గరిడేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు, మాజీ మండల అధ్యక్షులు అరవింద్ రెడ్డి, గరిడేపల్లి మాజీ సర్పంచ్ త్రిపురం సీతారాం రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, మాజీ ఎంపీటీసీ వీరయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సైదాబీ రాజ మహమ్మద్, సీనియర్ నాయకులు తొడేటి వెంకటేశ్వర్లు, ప్రధాని వెంకటేశ్వర్లు, బొంత వెంకట్ రెడ్డి, సుందరయ్య, నగేష్, బండ్ల గోపాల్, వినోద్, మామిడి కరుణాకర్, చిట్యాల లింగయ్య, లక్ష్మయ్య రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భేరీ దంపతుల కి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన వివిధ విభాగాల సంఘ నాయకులు....



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

శనివారంరోజు హైదరాబాదులో బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అన్న అంటే నేనున్న అంటూ ఆపదలో ఆదుకునే గొప్ప వ్యక్తి నిరుపేదలకు పెన్నిధి తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర ముఖ్య సలహా దారుడు బేరి రామచేందర్ యాదవ్ దంపతుల పెళ్లి రోజు సందర్భాంగ్ ఆయన స్వగృహములో వారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర గౌరవ సలహాదారి సందన వేణి మహేందర్ యాదవ్ ల ఆధ్వర్యంలో భేరీ రామచంద్ర యాదవ్ దంపతుల ను శాలువాతో ఘనంగా సన్మానం చేసి ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు నిండు నూరేళు జరుపుకోవాలని హృదయ పూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు గజ్జి రమేష్ యాదవ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ భూపాల్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కొమురయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

# చిట్యాల లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు:



**అక్షిత, చిట్యాల:**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ పుట్టినరోజు వేడుకలను శనివారం బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకుడు గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి చిట్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, రూపని యాదయ్య, గోపగోని నరసింహ గౌడ్, సైదులు, బోయ స్వామి, మాధగోని రామకృష్ణన్, రాచమల్ల నరేష్, చిక్కుడు సందీప్, రూపనీ నరసింహ, నగేష్, వెంకన్న, శీను తదితరులు పాల్గొన్నారు..

# బాధితునికి 50,000 ఆర్థిక సాయం అందజేత:

**అక్షిత చిట్యాల**



చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన గుండెబోయిన శీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గుత్త సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్త అమిత్ రెడ్డి శనివారం బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, బిఆర్ఎస్ నాయకులు గుండెబోయిన సైదులు, రంగా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు ఎమ్మెల్యే గాంధీ తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ60 ఏళ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను 14 ఏళ్ళల్లో నెరవేర్చిన ఉద్యమ నేత కెసిఆర్ అని కొనియాడారు. బి.ఆర్.ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి,కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగరావు,దొడ్ల వెంకటేష్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళ నాయకులు, కార్యకర్తలు,మహిళ సోదరీమణులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత.

**గరిడేపల్లి అక్షిత న్యూస్**

ఉదయం 5 గంటల సమయంలో వాహన తనిఖీల్లో ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టి వేయడం జరిగింది. ఈట సైదులు అందించిన వివరాల ప్రకారం ఈ రోజు ఉదయం అబ్బిరెడ్డి గూడెం రోడ్ వైపు నుండి అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యం ను రవాణా జరుగుతున్నది అని సమాచారం మేరకు అబ్బిరెడ్డి గూడెం క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా 05.00 గంటల సమయంలో



ఒక అశోక్ లే లాండ్ అనుమానాస్పదంగా రాగా వెంటనే అట్టి వాహనాన్ని పట్టుబడి చేసి వాహన డ్రైవరు ను అదుపులోకి తీసుకోగా తన పేరు చిలకరాజు రాంబాబు తండ్రి కోటయ్య, అనునతను గత కొన్నాళ్లుగా పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం కు చెందిన పిండిప్రోలు పర్వతాలు వాహనంపై పిడిఎస్ బియ్యం రవాణా చేయుటకు డ్రైవరుగా పని చేస్తున్నాడు అని తన యజమాని పర్వతాలు ఆదేశానుసారం గూగులోతు రాము అనునతనిని కలవగా అతను సర్వారం మరియు చుట్టుపక్కల గ్రామాలలో కొన్న ప్రజా పంపిణీ బియ్యం ను తక్కువ రేట్ కు కొని మాయజమాని పర్వతాలు కు అమ్ముతుంటాడు. అని తెలిపినాడు అలాగే ఈ రోజు కూడా వెళ్ళి గూగులోతు రాము మా యొక్క వాహనం లో పిడిఎస్ బియ్యం లోడ్ చేయగా వాటిని తీసుకొని నాయొక్క వాహనంలో మిర్యాలగూడ కు వెళు తుండగా యస్ ఐ ఈట సైదులు పట్టుబడి చేసినారు అని తెలిపినాడు.

# మాజీ అయినా అభిమానం తగ్గలే

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం 17**

ఘనంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘట్కేసర్ మండల్ ప్రతాప్ సింగారం తన నివాసంలో శనివారం ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు స్థానిక కాంగ్రెస్ నాయకులే కాకుండా మేడ్చల్ జిల్లా నుండి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ఎమ్మెల్యే అయినా సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి తులసి మాలతో పార్టీలకు అతీతంగా సుధీర్ రెడ్డిని సత్కరించి తన అభిమానం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి వాళ్ల కుటుంబ సభ్యులు బోడుప్పల్ కార్పొరేటర్స్ గ్రామ సెక్రెటరీలు కాంగ్రెస్ మున్సిపల్ మండల అధ్యక్షులు టిఆర్ఎస్ చౌదరిగూడ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి ఎదులాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాయర్ విశ్వనాథం మాజీ సర్పంచ్లు ఉప సర్పంచ్లు అభిమానులు ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తన నివాసానికి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..



# దరిపల్లి కళాశాల - జెబిఐటి కళాశాల వారితో కుదిరిన టెక్నికల్ భాగస్వామ్యం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామ శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ కళాశాల) నందు నిన్న ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల జెబి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (యుజిసి అటానమస్ కళాశాల) హైదరాబాద్ వారితో ఏఐసిటిఈ మార్గదర్శన్ లో భాగంగా డేర్ కళాశాలతో కుదిరిన టెక్నికల్ భాగస్వామ్యం. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జెబిఐటి కళాశాల అకాడమిక్ డీన్ ఎండి సలావుద్దీన్ వారు మాట్లాడుతూ ఏఐసిటిఈ వారి మార్గదర్శన్ ప్రోగ్రాం లో భాగంగా డేర్ కళాశాలకి అవసరమైన అసెస్మెంట్ మరియు ర్యాంకింగ్ కొరకు నాక్ ఎన్ ఐ ఆర్ ఎఫ్ ఎన్ బీఏ తదితర సంస్థలలో ర్యాంకింగ్ సాధించడానికి కావలసిన టెక్నికల్ పర్యవేక్షణ కోసం జెబిఐటి కళాశాల వారితో అవగాహన ఒప్పందం కుదిరిందని తెలియజేసినారు. అంతే కాకుండా కళాశాలకు సంబంధించిన ఫ్యాకల్టీ మరియు విద్యార్థిని విద్యార్థులకు వారి ఫ్యాకల్టీ బృందంచే తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దరిపల్లి కళాశాల విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ డి.కిరణ్ కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కళాశాల సిబ్బంది రవిచంద్ర ప్రభాకర్ రమ్యశ్రీ ప్రసన్న పుల్లయ్య రాజా ప్రవీణ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అవగాహన ఒప్పందాన్ని విజయవంతం చేశారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.బండి రమేష్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టిందనీ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బాలనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో బండి రమేష్ శనివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేపడతామని తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీ మేరకు నిన్న అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం ద్వారా ఆమోదించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి అభిషేకం చేయాలని టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో కుల గణన చేపట్టి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సమాజంలో ఉన్నత స్థితిలో జీవించడానికి మంచి అవకాశాలు కల్పించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలను బండి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలోపే బ్లాక్ ప్రెసిడెంట్, బి బ్లాక్ ప్రెసిడెంట్, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, అన్ని డివిజన్ ప్రెసిడెంట్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం 17**

ఘనంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘట్కేసర్ మండల్ ప్రతాప్ సింగారం తన నివాసంలో శనివారం ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు స్థానిక కాంగ్రెస్ నాయకులే కాకుండా మేడ్చల్ జిల్లా నుండి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ఎమ్మెల్యే అయినా సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి తులసి మాలతో పార్టీలకు అతీతంగా సుధీర్ రెడ్డిని సత్కరించి తన అభిమానం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి వాళ్ల కుటుంబ సభ్యులు బోడుప్పల్ కార్పొరేటర్స్ గ్రామ సెక్రెటరీలు కాంగ్రెస్ మున్సిపల్ మండల అధ్యక్షులు టిఆర్ఎస్ చౌదరిగూడ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి ఎదులాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాయర్ విశ్వనాథం మాజీ సర్పంచ్లు ఉప సర్పంచ్లు అభిమానులు ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తన నివాసానికి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

# వివాదాల భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పనులను తక్షణమే నిలిపివేయాలి - రాపోలు నవీన్ కుమార్

**అక్షిత న్యూస్**

పులిచింతల ప్రాజెక్టు కాలనీ గ్రామంలో నిర్మిస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కంపెనీ పనులను తక్షణమే నిలిపివేయాలని బిఎస్పి పార్టీ హుజూర్నగర్ ఇన్చార్జి రాపోలు నవీన్ కుమార్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నెమలిపురి, వజినేపల్లి రెండు గ్రామాల మధ్య సరిహద్దు వివాదంలో ఉన్న భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఫుడ్



ప్రాసెసింగ్ యూనిట్ కంపెనీ పై తగు చర్యలు తీసుకోవాలని, హైకోర్టులో కేసు నడుస్తున్న భూమిలో కంపెనీ నిర్మాణం చేయడం సరికాదని ,ప్రస్తుతం కంపెనీ నిర్మిస్తున్న ప్రదేశం ప్రభుత్వ అటవీ భూమి,అటవీ భూమిలో నిర్మాణాలు ఎలా చేపడతారని,దీనిపై ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోగలరని,గ్రామంలో నివసిస్తున్న పేదల ఇండ్లను దౌర్జన్యంగా తొలగించడం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇంచార్జి జీలకర రామస్వామి పుష్పా నంద్ ఉన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు....

### పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (144) సెక్షన్ అమలు.....

### జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య......



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శనివారం నాడు, కలెక్టర్ మినీ సమావేశ మందిరంలో పరీక్షలపై సమీక్ష నిర్వహించారు ,ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు జరిగే ఇంటర్ పరీక్షలకు 18 సెంటర్లలో మొదటి సంవత్సరంలో (4361) రెండవ సంవత్సరంలో (4776) మొత్తం (9137) మంది విద్యార్థులు రాయనున్నారన్నారు. అలాగే పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి జరుగుతాయన్నారు. 41 సెంటర్లలో (6698) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ప్రతి 3-4 సెంటర్లకు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను నియమించాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో వెహికల్ లో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని అన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుల్ ల్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఒక ఆశ వర్కర్ ను నియమించాలన్నారు. మండలాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల రూం ల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రిన్సిపల్ రూం ను సీఎస్ రూం కేటాయించాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిపి దామోదర్ రెడ్డి,డీఐఈఓ బి.శ్రీనివాస్, డీఈఓ రాము, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్, డి పి ఓ రంగా చారి, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

శనివారము సూర్యాపేట పట్టణంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో తెలంగాణ అభివృద్ధి ప్రదాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదినం సందర్భంగా క్యాంపు కార్యాలయం ముందు 70 కేజీల కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలను పట్టణ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంక్షేమ సారధి. పేదల పెన్నిధి. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టని అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అందజేశాయి దేశానికే దిక్సూచిగా తెలంగాణను తీర్చిదిద్దారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్థికంగా రాజకీయంగా చేతనిచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు 14 ఏళ్లు పోరాటం చేసి చావు అంచులకు వెళ్లి సాధించుకున్న తెలంగాణ గత పదివేల కాలంలో బంగారు తెలంగాణ తీర్చిదిద్దడాని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పేరు మల్ల అన్నపూర్ణ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ సూర్యాపేట పట్టణ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ పట్టణ కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్ జెడ్పిటిసి జీడి భిక్షం కౌన్సిలర్లు చింతలపాటి భరత్ మహజ న్ బి ఆర్ఎస్ నాయకులు ఆకుల లవ కుశ.కక్కిరేణినాగయ్య బైరు వెంకన్న గౌడ్ బత్తుల రమేష్ సుంకరి రమేష్ వెంపటి సురేష్ మహిళా నాయకురాలు సల్మా మస్తాన్ కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు/

# కేసిఆర్ జన్మధినోత్సవం సంధర్భంగా విధ్యార్దులకు స్వీట్స్ పంపిణీ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తోలి ముఖ్యమంత్రి కేసిఆర్ 70 వ జన్మధినం సందర్భంగా బీఆర్ యస్ పార్టీ నాయకులు ఖమ్మం జిల్లా కార్మీక విభాగం జిల్లా అధ్యక్షులు కాసాని నాగేశ్వరరావు తెలంగాణ విధ్యావంతుల వేదిక కన్వీనర్ తెలగోర్ల లింగస్వామి అధ్యర్యంలో నేలకొండపల్లి హైస్కూల్ గర్ల్స్ హైస్కూల్ సింగారెడ్డి పాలెం గర్ల్స్ ప్రాథమిక పాఠశాలలో సూమారు వేయి మంది విధ్యార్దులకు బిస్కెట్ ప్యాకేట్ల్ చాక్లెట్ల్ పంపిణీ చేశారు. అనంతరం ఎంపిడివో తహశీల్దార్ ఎస్సై లను మర్యాదపుర్వకంగా కలిసి కేసిఆర్ బర్త్ డే సంధర్భంగా అధికారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కందిమళ్ళ శివ ప్రసాద్ షేక్ ఖాసీం సాహెబ్ చిలకల భూషయ్య తదితురులు పాల్గోన్నారు.

# మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకలు...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

. కెసీఆర్ జన్మ దినాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ లోని పార్టీ శ్రేణులతో కలసి కేకు కట్ చేసి, కార్యకర్తలకు, నాయకులకు తినిపించి, కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జన్మదినం సందర్భంగా, శనివారం రోజు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ కాలనీలోని కార్పొరేటర్ అయన కార్యాలయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలసి కేకు కట్ చేసి, కేసీఆర్ కి కార్పొరేటర్ హమీద్ పటేల్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొండాపూర్ డిస్ట్రిక్ట్ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పలు రకాల పండ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ ,తెలంగాణ రాష్ట్ర ప్రధాత, బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని అయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకలలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ పెరుక రమేష్ పటేల్, సెక్రటరీ బలరాం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ సాగర్, రూప రెడ్డి, రవి శంకర్ నాయక్, గువ్వల రమేష్, తిరుపతి యాదవ్, మధు ముదిరాజ్, కచ్చావా దీపక్, డా. రమేష్, డా. సుదర్శన్, గిరి గౌడ్, యాదగిరి, అబేద్ అలీ, వెంకట్ రెడ్డి, కాలే బసవరాజు, ముక్తార్, మొహ్మద్, పూజ, వాసీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన ఎస్.ఐ విజయ్‌కుమార్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆల్ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన దేశిని విజయ్ బంగారు పతకాన్ని సాధించాడు. ఈ నెల 12 నుండి 16వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీస్ బృందం తరువున పాల్గోన్న ఎస్.ఐ విజయ్ సైటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వేష్టిగేషన్ ఫోటోగ్రఫీ విభాగంలో నిర్వహించిన పోటీల్లో ప్రధమడుగా నిలిచి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. నిన్న నిర్వహించిన ముగింపు వేడుకల్లో ఎస్.ఐ విజయ్‌కు ఆర్.పి.ఎఫ్ ఐజీ మనోజ్ యాదవ్ పతకాన్ని అందజేసారు. ఈ ముగింపు వేడుకలకు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ముఖ్య అతిధిగా హజరయి విజేతలకు అభినందలు తెలియజేసారు. ఈ సందర్భంగా స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నా ఎస్.ఐ విజయ్‌కి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలియజేసారు.



# ఉద్యోగుల హక్కుల పరిరక్షణ బాధ్యత అధికారులదే

## అక్రమంగా విధుల నుంచి తొలగింపునకు గురైన ఎన్ఎంఆర్ లస్కర్ ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

## తెలంగాణ హైకోర్టు తీర్పు

## పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన షేక్ హమీద్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఉద్యోగుల హక్కుల పరిరక్షణ బాధ్యత అధికారులదేనని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖలో ఎన్ఎంఆర్ లస్కర్ గా సుమారుగా అఫిడవిట్ లో పొందుపరిచారు. కొందరి వయస్సు 2 ఏండ్లు అని మరికొందరి వయస్సు 15 ఏండ్లు అని, మరికొందరి వయస్సు ఎదుట ఎలాంటి అంకెను నమోదు చేయలేదు. కొందరి వయస్సు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్ లో అస్సలు లేదు. ఎన్ఎంఆర్ లస్కర్ లను తిరిగి విధుల్లోకి తీసుకునే క్రమంలో వారి విద్యార్హతలు, స్థానికతతో పాటు వయస్సు ధృవీకరణ కోసం ఫిజికల్ ఫిట్ నెస్ సర్టిఫికెట్, వయస్సు ధృవీకరణ ను సివిల్ అసిస్టెంట్ సర్జన్ నుంచి పొంది సమర్పించాలని చీఫ్ ఇంజినీర్, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ వారు మెమోలో నిర్దేశించారు. దీనికి అనుగుణంగా ఎన్ఎంఆర్ లస్కర్లు ఉద్యోగాల్లో చేరే సమయంలో ధృవీకరణ పత్రాలను సమర్పించారు. కాగా, అధికారులు వీటిని పరిగణనలోకి తీసుకోకుండా సుప్రీం కోర్టు అఫిడవిట్ లో ఉన్న వయస్సు ఆధారంగా ఉద్యోగులను తొలగించడం మొదలు పెట్టారు. ఈ క్రమంలో వారికి కనీసం నోటీసులు లేదా అవకాశం కూడా ఇవ్వలేదు. విద్యార్హతలు ఉన్నవారిని కూడా బలవంతంగా వయస్సు ధృవీకరణ చేసుకొని రావాలంటూ మెడికల్ బోర్డుల చుట్టూ తిప్పారు. దినసరి కూలీ ప్రాతిపదికన విధులు నిర్వర్తించే ఎన్ఎంఆర్ లస్కర్ లను అనేక ఇబ్బందులకు గురి చేశారు. అధికారుల చర్యలపై గౌరవ ట్రిబ్యునల్ కూడా అనేక కేసుల్లో ఆగ్రహం వ్యక్తం చేసింది. పలు




విధులు నిర్వర్తిస్తున్న కె.సైదులును అక్రమంగా తొలగించడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. నిబంధనలను తుంగలో తొక్కి కింది స్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం, తొలగించడం వంటి చర్యలను చేపట్టొద్దంటూ అధికారులకు ఘాటుగా చురకలంటించింది రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం. అక్రమ తొలగింపునకు గురైన ఎన్ఎంఆర్ లస్కర్ సైదులు కేసులో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద తీర్పును వెల్లడించారు. పిటిషనర్ తరపున హైకోర్టులో షేక్ హమీద్ న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపున (సర్వీసెస్ – 2) ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపించారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణానికి చెందిన కె.సైదులు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖలో ఎన్ఎం ఆర్ లస్కర్ గా దినసరి కూలీ ప్రాతిపదికన 1983 నుంచి 84 వరకు పని చేశారు. ఆయనతో పాటు 600 మందికి పైగా పలు డివిజన్ లలో పనిచేశారు. నాటి ప్రభుత్వం వీరందరినీ పని లేదనే సాకుతో తొలగించింది. 1988లో వీరందరి యూనియన్ తరపున నారాయణ రావు అనే వ్యక్తి పోరాడారు. దేశ ఉన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో ఆర్టికల్ 32 ప్రకారం ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అక్రమ తొలగింపునకు గురైన ఎన్ఎంఆర్ లస్కర్ లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిసెంబర్1, 1994 తేదీన %బ్రొ% 97/1988 కేసులో సుప్రీం కోర్టు ఆదేశాలను జారీ చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఎంఆర్ లస్కర్ లను 2008 నుంచి తిరిగి విధుల్లోకి తీసుకుంది. అయితే, ఎన్ఎంఆర్ లస్కర్ ల తరపున పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తి వారి వయస్సును కేసుల్లో హైకోర్టు ఇచ్చిన తీర్పులకు అనుగుణంగా కొందరి సేవలు రెగ్యులర్ అయ్యాయి. కొంతమంది ఉద్యోగులు మాత్రమే కనీస వేతన చట్టం నిబంధనలకు అనుగుణంగా జీతాలు పొందుతున్నారు. తాజాగా, సైదులు కేసులో 2009 నుంచి నిర్విఘ్నంగా ఎన్ఎంఆర్ లస్కర్ గా విధులు నిర్వహిస్తున్న అతన్ని 2014 లో వయస్సు ధృవీకరణ సాకుతో మెడికల్ బోర్డుకు పంపారు అధికారులు. ఫిజికల్ ఫిట్ నేస్ సర్టిఫికెట్ వయస్సును ప్రామాణికంగా తీసుకొని ఉద్యోగ అవకాశం కల్పించిన అధికారులు మళ్లీ మళ్లీ ధ్రువీకరణలు చేసుకుంటూ వారి హక్కులకు తూట్లు పొడిచారు. 31, అక్టోబర్,2019 నుంచి సైదులు ను ఉద్యోగానికి అనుమతించలేదు. ఎలాంటి నోటీసు, అవకాశం ఇవ్వకుండా ఆయన్ని తొలగించారు. సమర్పించిన ధృవీకరణ పత్రాలకు అనుగుణంగా 2028 వరకు తనను ఉద్యోగంలో కొనసాగించాలని అధికారులను సైదులు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. దీంతో, ఆయన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఉమానాథ్ పాండే %ఽ% అథర్స్ వర్సెస్ స్టేట్ ఆఫ్ యూపీ అండ్ అథర్స్ కేసు : సుప్రీం కోర్టు రిపోర్టర్ జడ్జిమెంట్ (2009) 12 ఎస్సీసీ 40 లోని పేరా 10, 11లో సహజ న్యాయ సూత్రాల గురించి జస్టిస్ సూరేపల్లి నంద ఉదహరించారు. అధికారులు జారీ చేసే ఉత్తర్వుల కారణంగా పౌరుల యొక్క ఇతరుల హక్కులను భంగం కలిగే సందర్భాల్లో కచ్చితంగా నోటీస్ జారీ చేయాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ప్రతి ఒక్కరినీ వినాలని సదరు తీర్పులో జస్టిస్ సూచించారు. అంతేగాకుండా, పౌరుల హక్కుల కోసం రక్షణగా న్యాయస్థానాలు నిలవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడిన అంశాన్ని తీర్పు ప్రతిలో పొందుపరిచారు.

# మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



అక్షిత న్యూస్ రాయపర్తి

బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు నానమ్మ పోగులకొండ సోమక్క ఇటీవల మరణించగా శనివారం రోజు వేణు కుటుంబ సభ్యులను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ప్యాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు ఎంపీటీసీ ఐత రామ్ చందర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ మాజీ సర్పంచ్ బొద్దు రంగన్న మండల పార్టీ నాయకులు ఎండీ అక్బర్ పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిగా మన్నెం శశిధర్ రెడ్డి.

**కొండపాక ఫిబ్రవరి 17 అక్షిత న్యూస్.**



బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి శుక్రవారం విడుదల చేసిన జిల్లా కమిటీలో ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షులు మన్నెం శశిధర్ రెడ్డికి జిల్లా కార్యదర్శి గా అవకాశం కల్పించారు . మన్నెం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కార్యదర్శి బాధ్యత రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. బిజెపి ఎదుగుదల కోసం సిద్దిపేట జిల్లాలో అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని అన్నారు. 9 సంవత్సరాల పాటు ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షునిగా పనిచేశానని ఇందుకు సహకారం అందించిన గజ్వేల్ నియోజక వర్గ పెద్దలకు,ఉమ్మడి కొండపాక మండల బిజెపి నాయకులకు, కార్యకర్తలకు మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు.

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఈ రోజు కెసిఆర్ ఇష్ట దైవమైనటువంటి నంగునూరు మండలంకోనాయిపల్లి లో ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నంగునూరు మండలం బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలని అభిషేకం చేయించి తదనంతర కేక్ కట్ చేసి పండ్ల పంపిణి చేసి కెసిఆర్ కి లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ సార్ అని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్, రెడ్డి , రాగుల సారయ్య,పిఏసిఎస్ చైర్మన్, కోళ్ల రమేష్ గౌడ్, మండల అధ్యక్షుడు లింగం గౌడ్, ఎద్ల సోమిరెడ్డి, సీనియర్ నాయకులు దువ్వాళ మల్లయ్య, నంగునూరు మండల ఎంపిటీసీలు, మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్, నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కొండపాక ఫిబ్రవరి 17 అక్షిత న్యూస్.**

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శంభు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణానికి సైతం తెగించి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ఆ సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాల పదవి కాలంలో అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చేశారని, తెలంగాణ రాష్ట్రానికి తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ కేసిఆర్ సేవలు అవసరమని, కెసిఆర్ అయితేనే ఈ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు. తెలంగాణ ప్రజల బాధలు తెలిసిన నాయకుడంటే ఒక కేసీఆర్ మాత్రమేనని అటువంటి కెసిఆర్ జన్మదినోత్సవాన్ని కొండపాక మండలంలో ఒక పండుగ వాతావరణం లో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు.దుద్దెడ శంభు దేవుని ఆశీస్సులతో కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ రాగల దుర్గయ్య, మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య, మాజీ రైతుబంధు సమితి సభ్యులు దోమల ఎల్లం, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, గ్రామ పార్టీ



అధ్యక్షులు చిలుముల రామ్మోహన్, రాశుల నరేందర్, కొలుపుల గంగాధర్, చెల్లాపురం కనకయ్య, జిర్ర రాజు, చెంది మల్లికార్జున్, కాశిరెడ్డి మహిపాల్ రెడ్డి, అర్జున పట్ల కనకయ్య తో పాటు నాయకులు ఆరేపల్లి మహదేవ్, పెద్దఅంకుల్ శ్రీనివాస్ గౌడ్, పిల్లి నాగరాజు, ముత్యాల కనకయ్య, బూర్గుల సురేందర్ ,సున్నం భాస్కర్, తేలు యాదగిరి, చెప్పాలా చిరంజీవి, గుండెల్ని ఆంజనేయులు, పబ్బోజు భాస్కర్, పంజాల శ్రీనివాస్, కోడెల యాదగిరి, బాలబ్రహ్మం, ఎర్రబోయిన కనకయ్య, చిక్కుడు బాను, పల్లె బాబు, రాముల భాను, ఏమల్ల రాజిరెడ్డి, ఏగుర్ల ఆజాద్, చిక్కుడు సాయికిరణ్, కిమ్మసారం శ్యామ్, మెరుగు శివ, కెమ్మసారం సంతోష్, గాదగోని రాకేష్, బొద్దుల తిరుపతి, పెరుగు ఆంజనేయులు, దొమ్మాట చంద్రశేఖర్, ఆరేళ్ల అఖిల్ గౌడ్, బసవరాజు నవీన్ చందు, పాండు గౌడ్, పాశం నర్సింలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ....

**అక్షిత, తిరుమలగిరి (సాగర్)**

తిరుమలగిరి మండలం,రంగుండ్ల గ్రామ పరిధిలోని తూటిపేట తండా గ్రామస్తులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించడం



జరిగింది.క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ రమేష్ నాయక్, మణికంఠ, శంకర్, నవీన్,రవి పాండురంగారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆటలలో రాణించాలని కోరారు.మున్ముందు మన నియోజకవర్గం నుండి ఇంటర్నేషనల్ స్థాయిలో అన్ని ఆటలలో, అన్ని రంగాల్లో మన నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి వెళ్ళాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం యంపిపి ఆంగోతు భగవాన్ నాయక్,వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,



అనుముల కోటేష్, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, ఇస్రం ప్రశాంత్, అనుముల సాయి, బ్రహ్మం,సక్కు నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు....





# విద్యుత్ కనెక్షన్ నెంబర్ కు ఆధార్ తో అనుసంధానం లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

**– నల్లగొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు ముదిగొండ సైదయ్య**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



ఆధార్ కార్డు ఉన్న వారికే గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. విద్యుత్ కలెక్షన్ నంబర్ను లబ్ధిదారుల ఆధార్ తో అనుసంధానం చేయనున్నట్టు తెలిపింది. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమిస్తామని చెప్పింది. ఆధార్ లేకపోతే వెంటనే నమోదు చేయించుకోవాలని సూచించింది. ఐడెంటిఫికేషన్ చేసే సమయంలో ఆధార్ ఎన్రోల్మెంట్ నంబర్ చూపించాల్సి ఉంటుందని పేర్కొన్నది. శాశ్వత ఆధార్ నెంబర్ వచ్చేవరకు ఆధార్ ఎన్రోల్మెంట్ నంబర్ తో పాటు ఫోటో ఉన్న బ్యాంకు పాస్ బుక్ పాస్ పాస్పోర్ట్ రేషన్ కార్డు ఓటరు ఐడి ఉపాధి హామీ పథకం కార్డులు కిసాన్ పాసుబుక్ డ్రైవింగ్ లైసెన్స్ లేదా గెజిటెడ్ అధికారి సంతకం చేసిన ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నది. ఐడెంటిఫికేషన్ సమయంలో వేలిముద్రలు తీసుకుంటారని బయోమెట్రిక్ పనిచేయకపోతే ఐరిస్ ద్వారా ప్రయత్నిస్తారని అది కూడా పని చేయని పక్షంలో ఓటీపీ ద్వారా ఐడెంటిఫికేషన్ చేస్తారని అదీ కాకపోతే ఆధార్ ధ్రువీకరణ పత్రం తీసుకుంటారని వివరించిందని నల్లగొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు ముదిగొండ సైదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**ట్రస్టు అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాస్ రావు**

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలో రోజురోజుకు ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక బొడ్రాయి బజారులో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ రమాదేవి పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలు పెరగడంతో పలు గ్రామాల నుండి వచ్చే బాటసారులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు స్వర్ణ భారతి ట్రస్టు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను వారు అభినందించారు ట్రస్టు అధ్యక్షుడు గాదం శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ముందుగానే చలివేంద్రాలు ప్రారంభిస్తున్నామని గత ఐదు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ప్రధాన కూడలిలో చలివేంద్రాల లో కూల్ వాటర్ తో పాటు మజ్జిగ అందిస్తున్నామని ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వంగవీటి రామారావు పైడిమర్రి వెంకటనారాయణ ఇరుకుల చెన్నకేశవరావు పైడిమర్రి నారాయణరావు వెంపటి మధుసూదన్ రావు జగిని ప్రసాద్ యాద సుధాకర్ బండారు శ్రీనివాసరావు సాయి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గంలో వేములపల్లి మండలంలో రావులపెంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు, స్వాములకు అన్నదాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కట్ చేసి బీఆర్ఎస్ శ్రేణులకు తినిపించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడారు. కేసీఆర్ నిండు నూరేండ్లు ఆయుర్ ఆరోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం తిరుపతమ్మ స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పేరాల కృపాకర్ రావు, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, తరి సైదులు, జగన్, వెంకన్న, రాము, సైదులు, శ్రీను, గ్రామ వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తిరుపతమ్మ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండలంలోని వెంకటేశ్వరపల్లె గ్రామానికి చెందిన గూబ శేషయ్య అనారోగ్యంతో మరణించగా శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి వెంకటేశ్వర పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపాక ఎల్లయ్య సీనియర్ నాయకులు రాజిరెడ్డి నారాయణ శ్రీనాథ్ పాల్గొన్నారు.

# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం..

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించి తమ ప్రతిభాపాటవాలను, బోధనా నైపుణ్యాలను ప్రదర్శించి అందరిని



ఆకట్టుకున్నారు. ప్రజాప్రతినిధులుగా మణి చరణ్, ప్రణయ్, గణేష్, శివారెడ్డి, లిఖిత, మత్స్యగిరి, కిరణ్, అభినవ్, అధికారులుగా హంసిక, ఐశ్వర్య, మత్స్యగిరి, పరుశరాం, క్రిష్ణవేణి తదితరులు తమ పాత్రలు పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె. మణి అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువనేత సిద్దార్థ పుట్టినరోజు వేడుకలు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని వైదేహి టౌన్ షిప్ లో బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్బీఆర్ ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిద్దార్థ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నల్లమోతు భాస్కర్ రావు (ఎన్బీఆర్ ) ఫౌండేషన్ ద్వారా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు, ఉపాధి కోసం నల్లమోతు సిద్దార్థ అలుపెరుగని శ్రామికుడిలా కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. లాక్డౌన్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలను అక్కున చేర్చుకున్న గొప్ప మానవతావాది నల్లమోతు సిద్దార్థ అని కొనియాడారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో జర్నలిస్టుల కుటుంబాలకు రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారని చెప్పారు. మిర్యాలగూడ నియోజకవర్గ యువతకు నల్లమోతు సిద్దార్థ మార్గదర్శిగా నిలిచారని అన్నారు. ఎన్బీఆర్ ఫౌండేషన్ నిరుద్యోగ యువత కుటుంబాల్లో వెలుగులు నింపుతోందన్నారు. నల్లమోతు సిద్దార్థ నిండు నూరేండ్ల ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని, సుఖసంతోషాలతో విజయపథంలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తీరంశెట్టి కోటేశ్వర రావు, శ్రీనివాస్,వజ్రం ,దినేష్,నాగరాజు,గంగాధర్, క్రాంతి, శ్రీనివాస్,మహేష్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లల కిడ్నాప్ ముఠాలు అంటూ వస్తున్న పుకార్లు నమ్మవద్దు - కూసుమంచి సిఐ జనార్ధన్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సోషల్ మీడియాలలో వివిధ మాధ్యమాలలో చిన్న పిల్లల కిడ్నాప్ ముఠాలు సంచరిస్తూన్నాయని అంటూ వస్తున్న పుకార్లను నమ్మవద్దని కూసుమంచి సిఐ జనార్ధన్ అన్నారు. నిన్న నేలకొండపల్లిలో మా ప్రతినిధితో సిఐ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాలలో కిడ్నాప్ ముఠాలు సంచరిస్తున్నారని అంటూఅసత్య ప్రచారాలను



సామజిక మాధ్యమాలలో వ్యాప్తి చేస్తూప్రజలను తప్పుదోవ పట్టిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అంతేకాని చట్టాన్ని చేతిలోకి తీసుకోని అనుమానాస్పద వ్యక్తులు అంటూ దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు ఉన్నారు.

# ఎంపీ నిధులతో రెండవ వార్డులో సీసీ డ్రైనేజీ పనుల ప్రారంభం

**చేర్యాల,ఫిబ్రవరి 17 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపాలిటీ రెండో వార్డులో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో ఐదు లక్షల నిధులు సాంక్షన్ అయినందున శనివారం చేర్యాల మున్సిపల్ పట్టణంలోని రెండవ వార్డులో సిసి డ్రైనేజ్ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి మరియు స్థానిక కౌన్సిలర్ చెవిటి లింగం తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోల్ చంటి, ఆడెపు నరేందర్, ఉడుముల ఈన్నమ్మ భాస్కర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, మున్సిపల్ మేనేజర్ జె ప్రభాకర్, వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, మరియు కాంగ్రెస్ నాయకులు కాటం శ్రీనివాస్, పోతుగంటి కర్ణాకర్, నవీన్, నాగరాజు, భూమిగారి శ్రీనివాస్, స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

